
4th ANNIVERSARY CELEBRATIONS

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శుక్రవారం 07 మార్చి, 2025 | సంపుటి : 04 / సంచిక : 34/ పేజీలు : 8 / వెల : రూ.5/-



అది పిల్లా...? పులినా..?



## తిరుమల అన్నప్రసాదంలో వడల వడ్డింపు ప్రారంభం

- వడలు రుచిగా ఉన్నాయంటూ భక్తులు సంతృప్తి వ్యక్తం
- అన్నప్రసాదం మెనూలో ఒక పదార్థం అదనంగా పెట్టాలనే ఆలోచన కలిగింది
- నాణ్యమైన దినుసులతో భక్తులు రుచికరమైన అన్నప్రసాదాలను మా అధికారులు వడ్డిస్తున్నారు
- భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచి రుచికరమైన భోజనం అందిస్తాం : తితిదే ఛైర్మన్

2లో

**తిరుమల:** శ్రీవారి భక్తులకు తిరుమలలోని మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద కేంద్రంలో వడలు వడ్డింపు కార్యక్రమం ప్రారంభమైంది. దీన్ని తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ప్రారంభించారు. ముందుగా వడలను స్వామి, అమ్మవార్ల చిత్రపటాల వద్ద ఉంచి ఛైర్మన్, అధికారులు పూజలు చేశారు. అనంతరం బీఆర్ నాయుడు భక్తులకు స్వయంగా వాటిని వడ్డించారు. వడలు రుచిగా ఉన్నాయంటూ భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడారు. "తితిదే ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించాక అన్నప్రసాదం మెనూలో ఒక పదార్థం అదనంగా పెట్టాలనే ఆలోచన కలిగింది. దాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లాను. ఆయన అంగీకారంతో నేటి నుంచి అన్న ప్రసాదంలో వడలను

## 'మనమిత్ర' వాట్సప్ గవర్నెన్స్ సేవలు...

# 200కు పెంచాం

- 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించింది
- ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనం
- సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటాం
- విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్

**అమరావతి:** మనమిత్ర వాట్సప్ గవర్నెన్స్ సేవలు 200కు పెంచినట్టు విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ ఏడాది జనవరిలో 161 సేవలతో ప్రారంభించిన 'మనమిత్ర' అనతి కాలంలోనే 200 సేవలు అందించే అద్భుతమైన మైలురాయి సాధించిందన్నారు. ఏపీలో డిజిటల్ గవర్నెన్స్ శక్తికి ఇదో నిదర్శనమని చెప్పారు. పౌర సేవలను మరింత అందుబాటులోకి తీసుకురావడం, సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రజలకు సౌలభ్యం, పారదర్శకతను పెంచుతుందని అభిప్రాయపడ్డారు. సామాన్యుల ప్రయోజనం కోసం పౌర, కేంద్రీకృత సేవలను తాము విస్తరిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. మన మిత్ర కోసం 955 2300 009కు సందేశం పంపాలని సూచించారు.

## విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు

# చర్యలు తీసుకుంటున్నాం

**విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నాం**

- రాష్ట్రంలో ఒక్క విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుంది
- ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు విద్యాసంస్థలపైనా ఉంది
- ఏడాదిలో కనీసం 150 రోజులు విద్యార్థులు ఆటలపై దృష్టి పెట్టేలా చర్యలు : మంత్రి లోకేశ్

విద్యార్థుల ఆత్మహత్యల నివారణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని



విద్యా శాఖ మంత్రి లోకేశ్ తెలిపారు. శాసనమండలిలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్రంలో ఒక్క విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందని తెలిపారు. ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ప్రైవేటు విద్యాసంస్థలపైనా ఉందన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'యాక్టివ్ ఏపీ' కార్యక్రమం ప్రారంభించి.. ఏడాదిలో కనీసం 150 రోజులు విద్యార్థులు ఆటలపై దృష్టి పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు.

## భారత్‌పై అమెరికా

# సుంకాల మోత..!

**స్పందించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

- అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారు
- భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయి
- విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్టు చెప్పారు
- ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది
- మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది
- అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం
- ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం
- జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం
- మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం
- కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు
- రోడ్డు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు
- ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది

దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

..2లో..





మూడు దశాబ్దాల తర్వాత ఒకే వేదికపై..

తోడల్లుళ్లు చంద్రబాబు, దగ్గుబాటి

## ఆత్మీయ ఆలింగనం

- చంద్రబాబు, దగ్గుబాటి కొన్నేళ్లుగా కుటుంబ కార్యక్రమాల్లో కలుస్తున్నా..
- ఇద్దరూ ఒకే బహిరంగ వేదికపైకి రావడం 30 ఏళ్లలో ఇదే మొదటిసారి

**విశాఖపట్నం:** తోడల్లుళ్లు సీఎం చంద్రబాబు, మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు దాదాపు 3 దశాబ్దాల తర్వాత ఒకే వేదికపైకి వచ్చారు. దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం విశాఖపట్నంలోని గీతం యూనివర్సిటీలో జరిగింది. దీనికి సీఎం చంద్రబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో దగ్గుబాటి వెంకటేశ్వరరావు మాట్లాడిన అనంతరం చంద్రబాబు ఆయన్ను అభినందిస్తూ ఆత్మీయ ఆలింగనం చేసుకున్నారు. చంద్రబాబు, దగ్గుబాటి కొన్నేళ్లుగా కుటుంబ కార్యక్రమాల్లో కలుస్తున్నా.. ఇద్దరూ ఒకే బహిరంగ వేదికపైకి రావడం 30 ఏళ్లలో ఇదే మొదటిసారి.

## దగ్గుబాటిది ఎవరూ చేయని...

# సాహసం

**విశాఖపట్నంలో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమం**

దగ్గుబాటి వెంకటేశ్వరరావు నా తోడల్లుడు..ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం

ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు..రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు

- ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందుపరిచారు
- గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం
- గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు..
- ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం
- రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడింది : ఏపీ సీఎం చంద్రబాబు
- సరళమైన భాషలో పుస్తకం.. ముదావహం: వెంకయ్యనాయుడు
- రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారు
- ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహం
- ట్రంప్ పాలన గురించీ రాయాలి: నిర్మలా సీతారామన్
- భారతదేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నాం
- అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని అన్న కేంద్రమంత్రి
- మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలి

..2వ పేజీలో



**విశాఖపట్నం:** మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు ప్రపంచతత్వం, నాయకత్వంపై అధ్యయనం చేసి పుస్తకం రాశారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖపట్నంలో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ కార్యక్రమంలో సీఎంతో పాటు




మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్, ఎంపీలు దగ్గుబాటి పురందేశ్వరి, శ్రీభరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. "దగ్గుబాటి వెంకటేశ్వరరావు నా తోడల్లుడు. ఎన్టీఆర్ వద్ద ఇద్దరం అన్నీ నేర్చుకున్నాం. ఆయన పుస్తకం రాస్తారని నేనెప్పుడూ అనుకోలేదు. రచయిత కానటువంటి రచయిత వెంకటేశ్వరరావు.

# దగ్గుబాటిది ఎవరూ చేయని సాహసం



**(మొదటిపేజి తరువాయి)** ఎవరూ చేయని సాహసాన్ని ఆయన చేశారు. ప్రపంచ చరిత్రలో ఆది నుంచి ఇప్పటి వరకు మొత్తం వివరాలను పుస్తకంలో పొందుపరిచారు. ఎన్ని కష్టాలున్నా సంతోషంగా కనిపిస్తారు. గత ప్రభుత్వ విధ్వంస పాలనతో అందరం ఆవేదన చెందాం. గీతం వంటి ఉత్తమ విద్యాసంస్థను ఏం చేశారో చూశారు. ఇటీవల ఎన్నికల్లో దగ్గుబాటి పురందేశ్వరి చొరవను అందరం చూశాం. రాష్ట్ర ప్రజలకు మంచి చేసేందుకు అది ఉపయోగపడింది" అని చంద్రబాబు అన్నారు.

**సరళమైన భాషలో పుస్తకం..**
**ముదావహం: వెంకయ్యనాయుడు**

తెలుగులో దగ్గుబాటి రాసిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. రాబోయే తరాలకు జ్ఞానం, విజ్ఞానం అందించాలని మన పెద్దలు ఎప్పుడూ చెబుతుంటారని.. ప్రపంచ చరిత్రలో జరిగిన పరిణామ క్రమాన్ని సరళమైన భాషలో తీసుకురావడం ముదావహమని కొనియాడారు. భారత చరిత్రను కూడా రాయాలని ఈ సందర్భంగా దగ్గుబాటి వెంకటేశ్వరరావును వెంకయ్య కోరారు.

**ట్రంప్ పాలన గురించీ రాయాలి: నిర్మలా సీతారామన్**

భారతదేశచరిత్రలో విజయాలు సాధించిన ఎందరి గురించో మనం విన్నామని.. అలాంటి గాథలను ఒక చోట చేర్చి వెంకటేశ్వరరావు పుస్తకం రాశారని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. మరింత అధ్యయనం చేసి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పాలన సహా అన్ని విషయాలు రాయాలని ఆమె కోరారు.

## తిరుమల అన్నప్రసాదంలో...
# వడల వడ్డింపు ప్రారంభం

**(మొదటిపేజి తరువాయి)** ప్రవేశపెట్టాం. నాణ్యమైన దినుసులతో భక్తులు రుచికరమైన అన్నప్రసాదాలను మా అధికారులు వడ్డిస్తున్నారు. రోజూ ఉదయం 10.30 గంటల నుంచి



సాయంత్రం 4 గంటల వరకు 35వేల వడలను భక్తులకు వడ్డిస్తాం. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింత పెంచి రుచికరమైన భోజనం అందిస్తాం" అన్నారు.

## ఆర్జీవీకి ఏపీ హైకోర్టులో
# భారీ ఊరట..

**ఆ సినిమా కేసులో విచారణకు స్టే**

**వరుస కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వివాదాస్పద డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మకు..కాస్త ఊరట లభించింది. సీఐడీ పోలీసులు నమోదు చేసిన ఓ కేసుపై ఏపీ హైకోర్టు స్టే విధించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. 2019లో విడుదలైన సినిమాపై ఇప్పుడు ఫిర్యాదు చేయడమేంటని కోర్టు ప్రశ్నించింది. గుంటూరు సీఐడీ పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ**

వరుస కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న వివాదాస్పద డైరెక్టర్ రామ్‌గోపాల్ వర్మకు..కాస్త ఊరట లభించింది. సీఐడీ పోలీసులు నమోదు చేసిన ఓ కేసుపై ఏపీ హైకోర్టు స్టే



విధించింది. ఆయన దర్శకత్వంలో వచ్చిన కమ్మ రాజ్యంలో కడప రెడ్లు సినిమాకు సంబంధించి నమోదైన కేసులో విచారణపై హైకోర్ట్ స్టే విధించింది. 2019లో విడుదలైన సినిమాపై ఇప్పుడు ఫిర్యాదు చేయడమేంటని కోర్టు ప్రశ్నించింది. గుంటూరు సీఐడీ పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించారు రామ్‌గోపాల్ వర్మ. విద్వేషాలు రెచ్చగొట్టేలా సినిమా తీశారంటూ వర్మపై గతంలో ఫిర్యాదులు అందాయి. ఈ సినిమాలోని కొన్ని సన్నివేశాలు కొంతమంది వ్యక్తులను ఉద్దేశించి తీయడంతో పాటు విద్వేషాలు రెచ్చగొట్టేలా ఉన్నాయని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు. ఆర్జీవీపై మంగళగిరి సమీపంలోని ఆత్మకూరుకు చెందిన బండారు వంశీకృష్ణ సీఐడీ పోలీసులకు కంప్లైంట్ చేశారు. ఈ ఫిర్యాదును స్వీకరించిన సీఐడీ పోలీసులు ఆర్జీవీకి నోటీసులు ఇవ్వడంతో పాటు విచారణకు హాజరుకావాలని కోరారు. అయితే సీఐడీ నోటీసులను సవాల్ చేస్తూ ఆర్జీవీ హైకోర్టును ఆశ్రయించారు. తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే ఈ పిటిషన్‌కి సంబంధించి ఆర్జీవీ తరపు న్యాయవాదులు నేడు తమ వాదన వినిపించారు. 2019లో విడుదలైన సినిమాపై ఇన్నాళ్లకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. ఈ వాదనను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, ఐదేళ్ల తర్వాత ఇప్పుడు ఫిర్యాదు చేయడం ఏంటి? అని ప్రశ్నించింది. అలాగే ఈ కేసుపై విచారణకు స్టే విధిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఆర్జీవీపై సీఐడీ తదుపరి చర్యలు తాత్కాలికంగా నిలిచిపోయాయి.

## నడక తర్వాత ఈ 4 లక్షణాలు కనిపిస్తే
# వెరీ డేంజర్..

**డయాబెటిస్‌కు చేరువైనట్లే..**

**వాస్తవానికి.. నడక అనేది ఒక సహజమైన చర్య.. ఎల్లప్పుడూ మనం నడుస్తూనే ఉంటాం.. అయితే.. నడుస్తున్నప్పుడు మీకు ఏదైనా భిన్నంగా లేదా అసౌకర్యంగా అనిపిస్తే, అది మధుమేహం ముందస్తు హెచ్చరిక సంకేతం కావచ్చు. ఈ పరిస్థితి రక్తంలో చక్కెర స్థాయిలు, రక్త ప్రసరణ, నరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది.**

ప్రపంచవ్యాప్తంగా డయాబెటిస్ కేసులు భారీగా పెరుగుతున్నాయి.. చిన్నా పెద్దా అనే తేడా లేకుండా చాలా మంది దీని బారిన పడుతున్నారు. ముఖ్యంగా జీవనశైలి, అనారోగ్యకరమైన ఆహారం కారణంగా మధుమేహం కేసులు పెరుగుతున్నట్లు పేర్కొంటున్నారు వైద్య నిపుణులు.. అయితే.. డయాబెటిక్ సంకేతాలను గుర్తించడం ద్వారా ఈ వ్యాధిని నియంత్రించడం/తో% లేదా నిర్వహించడం చాలా సులభమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అయితే.. నడుస్తున్నప్పుడు కూడా మధుమేహం లక్షణాలు కనిపిస్తాయని పేర్కొంటున్నారు.. వాస్తవానికి.. నడక అనేది ఒక సహజమైన చర్య.. ఎల్లప్పుడూ మనం నడుస్తూనే ఉంటాం..



అయితే.. నడుస్తున్నప్పుడు మీకు ఏదైనా భిన్నంగా లేదా అసౌకర్యంగా అనిపిస్తే, అది మధుమేహం ముందస్తు హెచ్చరిక సంకేతం కావచ్చు. ఈ పరిస్థితి రక్తంలో చక్కెర స్థాయిలు, రక్త ప్రసరణ, నరాల ఆరోగ్యాన్ని ప్రభావితం చేస్తుంది. నడుస్తున్నప్పుడు కనిపించే కొన్ని సంకేతాలను ముందుగానే గుర్తించడం వలన మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడుతుందని వైద్య నిపుణులు చెబుతున్నారు.

నడుస్తున్నప్పుడు లేదా నడక తర్వాత ఇలాంటి లక్షణాలు కనిపిస్తే.. అశ్రద్ధ చేయకండి.. కాళ్ళ నొప్పులు: కొద్ది దూరం నడిచిన తర్వాత తరచుగా కాళ్ళ నొప్పులు రావడం డయాబెటిక్ పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్‌కి సంకేతం కావచ్చు. అధిక రక్తంలో చక్కెర ధమనులను గట్టిపరుస్తుంది.. ఇది ఇరుకుగా చేస్తుంది. పాదాలు, కాళ్ళకు రక్త ప్రవాహాన్ని తగ్గిస్తుంది. దీని వలన నడుస్తున్నప్పుడు కాళ్లు, తొడలు లేదా పిరుదులలో నొప్పి, తిమ్మిర్లు లేదా భారంగా అనిపిస్తుంది. పాదాలు – కాళ్ళలో జలదరింపు: మధుమేహం సాధారణ ప్రారంభ సంకేతం పాదాలు – కాళ్ళలో జలదరింపు.. దీనిలో అధిక రక్త చక్కెర చేతులు, కాళ్ళలోని నరాలను దెబ్బతీస్తుంది. ఇది కలిలేటప్పుడు జలదరింపు, మంట లేదా సూదులతో గుచ్చినట్లు అనుభూతిని కలిగిస్తుంది. మొదట్లో తేలికపాటిగా ఉన్నా.. కాలక్రమేణా అది పూర్తి స్థాయిలో తిమ్మిరిగా మారవచ్చు. పాదాలు – చీలమండలలో వాపు: డయాబెటిస్ మూత్రపిండాల పనితీరును ప్రభావితం చేస్తుంది. దీనివల్ల పాదాలు, చీలమండలలో ద్రవం నిలుపుదల – వాపు వస్తుంది. నడిచిన తర్వాత మీ బూట్లు బిగుతుగా అనిపిస్తే లేదా మీ కాళ్ళు వాచిపోయినట్లు కనిపిస్తే, అది డయాబెటిస్ సంబంధిత సమస్యలకు సంకేతం కావచ్చు. అసాధారణ అలసట: మీరు కొద్దిసేపు నడిచిన తర్వాత కూడా అధికంగా అలసిపోయినట్లు లేదా బలహీనంగా అనిపిస్తే, అది రక్తంలో చక్కెర అసమతుల్యత వల్ల కావచ్చు. హైపర్ గ్లైసీమియా – హైపోగ్లైసీమియా రెండూ తీవ్ర అలసటకు కారణమవుతాయి.. ఎందుకంటే అధిక రక్తంలో చక్కెర స్థాయిలు శరీరం గ్లూకోజ్‌ను సమర్థవంతంగా నిర్వహించడానికి ఇబ్బంది పడుతున్నాయని సూచిస్తున్నాయి. కాగా.. ఇలాంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్స పొందండి.. వారు చెప్పిన విధంగా సలహాలు, సూచనలు పాటించండి..

# వాలంటీర్లలకు అభినందనలు

**రాయదుర్గం మార్చ్ 06 సూర్య న్యూస్** స్థానిక కే.టీ.ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు జాతీయ సేవ 7 రోజులప్రత్యేక శిబిరాల్లో పాల్గొన్న వాలంటీర్లకి ధ్రువపత్రాల అందజేత కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ ఆర్ డి టి హాస్పిటల్, కనేకల్ క్రాస్ డాక్టర్ టి దుర్గేష్ గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్ రఘు మూర్తి



గారు ప్రసంగిస్తూ గత సంవత్సరం బానే పల్లి, కొంతానపల్లి గ్రామాల యందు నిర్వహించిన ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాల్లో వాలంటీర్లు ఏడు రోజుల క్యాంపు సమర్థవంతంగా నిర్వహించి ఆయా గ్రామాల ప్రజల మన్ననలు పొందారు. ఈ సందర్భంగా నేను శిబిరాలను సందర్శించినప్పుడు గ్రామ ప్రజలు వాలంటీర్లని ఎంతగానో మెచ్చుకున్నారని,ఈ విధంగా కళాశాలకి వాలంటర్ల ద్వారా మంచి పేరు రావడం అభినందనీయమని అన్నారు. వాలంటీర్లు మరియు ఎన్సిసి క్యాడెట్లు సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటూ కళాశాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. అతిథి డాక్టర్ దుర్గేష్ గారు మాట్లాడుతూ వేదిక పైన ఉన్న అందరూ మాట్లాడిన తర్వాత మిమ్మల్ని చూస్తుంటే మీరు ప్రత్యేక శిబిరాల్లో చక్కగా క్రమశిక్షణగా వ్యవహరించారన్న విషయం తెలుస్తుందని ఇది చాలా మెచ్చుకోదగ్గ విషయమని ఏదైనా చూస్తే అనుభవం రాదని ఒక పనిని చేస్తేనే అనుభవం వస్తుందని సామాజిక సేవ అనేది కూడా అలాంటిదేనని అది చేస్తేనే ఆనందమని అన్నారు. ఈ సందర్భంగా వాలంటర్ల తో మమేకమై మూఢనమ్మకాల పైన అవగాహన కలిగిస్తూ, వాలంటీర్లని మూఢనమ్మకాలు అంటే ఏంటి అని వారిచేతే చెప్పిస్తూ, వాటికి జీవిత సందర్భానికి మధ్య సైంటిఫిక్ రీజన్ ఏమీ లేదన్నారు. ఎవరు చెప్పిన దాన్ని గుడ్డిగా నమ్మకూడదని అందులోని శాస్త్రీయతను ఆలోచించి జ్ఞానం పొందాలన్నారు. ప్రోగ్రామ్ ఆఫీసర్లు ప్రసంగిస్తూ సామాజిక సేవ చేయడం వల్ల ఎంతో ఆనందం కలుగుతుందని, డబ్బులు ఇచ్చే ఆనందము కంటే ఇది ఎన్నో రెట్లు ఎక్కువ ఆనందాన్ని,సంతృప్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వాలంటర్లకు ధ్రువపత్రాలతో పాటు ఉత్తమ వాలంటర్లకి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు,ఎన్సిసి సిటిఓ కిరణ్ అధ్యాపకులు పరీసా పిర్దోస్, మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డి నారాయణ, జి. కోదండరాములు దొడ్డనాగప్పలు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు మరియు ఎన్సిసి క్యాడెట్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభను
# విజయవంతం చేయాలి

**ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ %డ% కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గాల సమన్వయకర్త చింతా సురేష్ బాబు**

**చిప్పగిరి మార్చి 06 సూర్య న్యూస్** పిఠాపురంలో ఈ నెల 14 న జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ ఆవిర్భావ వేడుకలు జరుగుతున్నయని ఉమ్మడి కర్నూలు జిల్లా కోఆర్డినేటర్ %డ% కర్నూలు పార్లమెంట్ నియోజక వర్గాల సమన్వయకర్త చింతా సురేష్ బాబు తెలిపారు. గురువారం ఆలూరు నియోజక "వర్గ జనసేన సమన్వయకర్త తెర్నేకల్ వెంకప్ప ఆధ్వర్యంలో దేవనకొండ మండల





కేంద్రంలో ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించి, పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన,టిడిపి, బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టించిన ఉత్సాహంతో సభకు వచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధినేత,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఠాపురం ఆవిర్భావ సభను పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి(బోయ)వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్,జనసేన పార్టీ జిల్లా నాయకులు పివివి సుబ్బయ్య,రాయలసీమ జోన్– 2 కార్యక్రమాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు బోయ గోవింద్,చిప్పగిరి మండల జనసేన అధ్యక్షులు కే.చిరంజీవి మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వల్లభనేని వంశీ కేసులో
# కీలక పరిణామం..

**ఆ సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచాలి..**

**వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. వంశీ అరెస్ట్ అక్రమం అంటూ ఆయన సతీమణి పంకజశ్రీ హైకోర్టును ఆశ్రయించడం ఆసక్తిగా మారుతోంది. అటు.. విజయవాడ పోలీసులు వేసిన వంశీ కస్టడీ పిటిషన్‌పై ఇవాళ విచారణ జరిగే అవకాశం ఉంది.**

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీ భార్య పంకజశ్రీ హైకోర్టులో పిటిషన్ వేశారు. తన భర్త అరెస్ట్ అక్రమం అని.. ఆయన అరెస్ట్ సమయంలోని విజయవాడ పటమట పోలీసు స్టేషన్ సీసీటీవీ ఫుటేజ్ భద్రపరచాలని పిటిషన్ పేర్కొన్నారు. వంశీ అరెస్ట్



అక్రమమని తేల్చేందుకు ఆ సీసీ ఫుటేజ్ అవసరం ఉంటుందని.. అందుకే దానిని భద్రపరిచేలా పోలీసులను ఆదేశించాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 10వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పటమట పోలీస్‌స్టేషన్ పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజ్ సేఫ్‌గా ఉండేలా చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.. వారి నుంచి ఎలాంటి స్పందన లేదని వంశీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. దాంతో.. పూర్తి వివరాలను కోర్టు ముందు ఉంచేందుకు సమయం కావాలని ప్రభుత్వం తరఫున న్యాయవాది కోరారు. ఇరువర్గాల వాదనల తర్వాత తదుపరి విచారణను ఏపీ హైకోర్టు ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసింది. ఇదిలావుంటే.. వల్లభనేని వంశీని కస్టడీకి కోరుతూ పోలీసులు ఎస్సీ, ఎస్టీ ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో విచారించేందుకు 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని విజయవాడ పటమట పోలీసులు అనుమతి కోరారు. ఇప్పటికే సత్యవర్ధన్ స్టేట్మెంట్ రికార్డ్ చేశారు పోలీసులు. వంశీ బెయిల్ పిటిషన్‌తో కలిపి విజయవాడ పోలీసుల పిటిషన్‌ను కూడా ఇవాళ విచారించే అవకాశం ఉంది. ఇక.. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీకి విజయవాడ కోర్టు ఈ నెల 17వరకు రిమాండ్ విధించింది.

# భారత్‌పై అమెరికా సుంకాల మోత..

**స్పందించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**
**అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారు**
**భారత్ ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయి**
**విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు**
**ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది**
**మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది**
**అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం**
**ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం**
**జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం**
**మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం**
**కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు**
**రోడ్లు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు**
**ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది**

దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు.

**విశాఖపట్నం:** భారత్‌పై అమెరికా సుంకాల మోతపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పందించారు. సుంకాల విషయమై చర్చలకు కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ అమెరికా వెళ్లారని తెలిపారు. అమెరికా వాణిజ్య మంత్రులతో ఆయన చర్చలు జరుపుతున్నారని చెప్పారు. భారత్



ఎగుమతుల విషయాన్ని దృష్టిలో ఉంచుకుని చర్చలు ఉంటాయన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, చార్టెడ్ అకౌంటెంట్స్, లాయర్లు, వ్యాపార సంఘాల నుంచి సలహాలు, సూచనలు తీసుకొని బడ్జెట్‌లో మార్పులు చేస్తామని స్పష్టం చేశారు. ఆర్థిక వేత్తలు, వివిధ వర్గాల మేధావులతో కేంద్ర బడ్జెట్‌పై విశాఖలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏపీకి కేంద్రంతో ముడిపడిన ప్రతి ప్రాజెక్టుకు ఎలాంటి లోటు లేకుండా చూస్తున్నట్లు పునరుద్ఘాటించారు. విశాఖ ఉక్కు పూర్వ వైభవానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. "ఏటా బడ్జెట్ టేబుల్ చేశాక మధ్యలో గడువు ఉంటుంది. మళ్లీ పార్లమెంట్ మొదలయ్యాక ఫైనాన్స్ బిల్లుపై చర్చ జరుగుతుంది. ఆ తర్వాత ఆమోదం ఉంటుంది. ముఖ్యమైన అభిప్రాయాలు, సూచనలొస్తే సవరణలు చేసి బడ్జెట్‌ను ఆమోదిస్తాం. ప్రభుత్వ ఖర్చులతో రోడ్లు, ఆసుపత్రులు, విమానాశ్రయాలు నిర్మిస్తున్నాం. జల్‌జీవన్ మిషన్ ద్వారా ఒక్కో ఇంటికి తాగునీరు అందిస్తున్నాం. మనం ఉపయోగించుకున్న వాటికే పన్ను చెల్లిస్తాం. కారు కొంటే దానిపైనే పన్ను చెల్లిస్తాం.. కొనని వారు చెల్లించరు. రోడ్లు వినియోగించుకున్న వారే టోల్ ట్యాక్స్ చెల్లిస్తారు. ప్రజలు పన్నులు చెల్లిస్తేనే రహదారులు నిర్మించగలిగేది" అని ఆర్థిక మంత్రి వివరించారు.

## వైసిపి సచివాలయ కన్వీనర్ ను పరామర్శించిన

# పురం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దీపికమ్మ

**హిందూపురం మార్చి 06సూర్య న్యూస్:** స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు ఇంచార్జ్ సడ్లపల్లి శబరీష్ రెడ్డి సతీమణి, సచివాలయ కన్వీనర్ స్వాతి కు ఇటీవల



బెంగళూరులో నడుం నొప్పికి సంబంధించి సర్జరీ జరిగింది. విషయం తెలుసుకొన్న పురం వై సి పి ఇంచార్జి దీపికా వారి నివాసానికి వెళ్ళి స్వాతి ను పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న అనంతరం ఆమె త్వరగా కోలుకోవాలని ఆదేవుణ్ణి ప్రార్థించడమైనది. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ కురుబ శ్రీనాథ్, సీనియర్ నాయకులు డాక్టర్ కృష్ణా రెడ్డి, మీడియా కో-ఆర్డినేటర్ ప్రణయ్ రెడ్డి, గంగి రెడ్డి, గోపాల్ రెడ్డి, ఆంజిన రెడ్డి, కురుబ ప్రశాంత్, మదన్మోహన్, అబూబకర్, బేకరీ శేఖర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లో మహిళల కొరకు...

# ప్రత్యేక చర్యలు.. ఎస్సై తిమ్మారెడ్డి





**సి.బెళగల్ మార్చి 06 సూర్య న్యూస్** స్థానిక పోలీస్ స్టేషన్లో ఈనెల 8వ తారీఖున అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా పోలీస్ స్టేషన్లో మహిళలకు తీసుకునే ప్రత్యేక చర్యల గురించి ఎస్సై తిమ్మారెడ్డి పాఠశాల విద్యార్థులకు, మహిళలకు అవగాహన కల్పించారు. మహిళల కోసం పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా తీసుకునే చర్యలు ఏమిటంటే మహిళా సహాయ కేంద్రం, డయల్ 100, డయల్ 112. ఫోక్సో చట్టం, గృహహింస చట్టం మొదలగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే విద్యార్థులకు మహిళలకు, స్టేషన్లో పనితీరును, రికార్డులను సిబ్బంది పనితీరును, మొదలగునవి అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తిమ్మప్ప, సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో

# జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**దేవనకొండ మార్చి 06సూర్య న్యూస్** మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో ఈనెల 11వ తేదీన జరగనున్న శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్న మాధవ స్వామి తిరుణాల సందర్భంగా తెర్నేకల్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలను నిర్వహిస్తున్నారు.. కబడ్డీ విజేతలకు మొదటి బహుమతి 30,000/- రెండవ బహుమతి 20,000/-మూడవ బహుమతి 10,000/- గా ఇవ్వబడుతుంది.కావున ఆసక్తిగల క్రీడాకారులు 10వ తేదీ లోపు తమ యొక్క టీములను నమోదు చేసుకోవలసిందిగా ఉద్యోగ సంఘ నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.. మరిన్నివివరాలకు9491869398,9603044700 ఈ ఫోన్ నెంబర్లు సంప్రదించగలరు.

## దాతలకు ధన్యవాదాలు తెల్పిన...

# రాష్ట్ర కన్వీనర్ బలుసు సత్యనారాయణ

**దేవరపల్లి మార్చి 06 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ బాడీ ఫ్రీజర్ (శీతల శవ పేటిక) భవనం వద్ద మరియు కైలాస



భూమిలో దహన సంస్కారం కార్యక్రమాలు నిర్వహించే ప్రజలకు సౌకర్యార్థం దేవరపల్లి మానవత సభ్యులు వీరమల్లు త్రిమూర్తులు, స్వాతి ఆటో ఫైనాన్స్ మరియు వల్లభనేని వెంకట రామారావు,వెపాటి ముని కోటేశ్వరావు లు 8 సిమెంట్ బెంచ్ బల్లలు సుమారు 25 వేల రూపాయలు ఖరీదు చేసి బల్లులు అందించినారు ఈ సందర్భంగా రాష్ట్ర మానవత కన్వీనర్ బలుసు సత్యనారాయణ దాతలకు ధన్యవాదాలు తెలియజేసినారు ఈ సందర్భంగా బలుసు సత్యనారాయణ మాట్లాడుతూ సమాజ సేవ లో మానవత్వంతో దాతలు ముందుకు వచ్చి సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శ వంతంగా నిలవాలని కోరినారు మరియు దేవరపల్లి మండల మానవత డైరెక్టర్ కూచిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ మానవత భవనంలో బాడీ ఫ్రెజర్, రెండు స్టీల్ పాడులు ఏ. నాగు అందించినారు మరియు ఈడుపుగంటి వెంకటకృష్ణారావు, లక్ష్మి కాంతమ్మ పేరు మీద ఈడు గంటి సుబ్బారావు కైలాస భూమి కి చుట్టూరు ఫినిషింగ్ మరియు భవనం 10 లక్షలు రూపాయలతో నిర్మించినారు మరియు బలుసు సత్యనారాయణ కైలాస భూమి వద్ద కట్టేలా గిడ్డంగి ఏర్పాటు చేసి కట్టెలు అందిస్తున్నారు అని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో దేవరపల్లి మండల డైరెక్టర్ కరుటూరి పానయ్య,వల్లభనేని వెంకటరామారావు,మునికోటేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు.

## బీసీ అంటే బ్యాక్ బోన్ క్లాస్ : వైసీపీ నేత తన్నీరు

**జగ్గయ్యపేట మార్చి06 సూర్య న్యూస్** : స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇటీవలే నూతనంగా ఎన్నికైన రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ మహిళా అధ్యక్షురాలు



పోలంపల్లి రాధమ్మను, జిల్లా బీసీ సంక్షేమ సంఘ అధ్యక్షురాలు షేక్ మునిరా బేగంను గురువారం వైసీపీ జగ్గయ్యపేట నియోజక వర్గ ఇంచార్జి తన్నీరు నాగేశ్వరరావు శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా తన్నీరు మాట్లాడుతూ బీసీ అంటే బ్యాక్ వార్డ్ క్లాస్ కాదు బీసీ అంటే బ్యాక్ బోన్ క్లాస్ అన్నారు. మళ్లీ బీసీలంతా ఏకమై పార్టీకి అండగా నిలబడి పార్టీ గెలుపుకు కష్టపడి పనిచేసి పూర్వవైభవం తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు,జిల్లా కార్యదర్శి వేముల మల్లేశ్వరరావు, మాతంగి నాగబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు వట్టెం మనోహర్, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షుడు బుడిద నర్సింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, న్యాయవాదులు సత్య శ్రీనివాసరావు, శివరాత్రి పృధ్వి, గొళ్ళపాటి బుల్లయ్య, ధారావత్ శ్యామల, గుంజ ఆశీర్వాదం, పట్టణ యువజన విభాగా ప్రధాన కార్యదర్శి గొట్టిపాళ్ళ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిర్బంధాన్ని ఛేదించిన ఆశాలు

**విజయవాడ వెళ్తున్న ఆశ కార్యకర్తల అరెస్టు విడుదల...వేతనాలు పెంచేంతవరకు ఉద్యమాన్ని కొనసాగిస్తాం అధ్యక్షురాలు జి.బేబిరాణి**

**కాకినాడ బ్యూరో మార్చి 06 సూర్య న్యూస్** ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు చెల్లించాలని పని భారం తగ్గించాలని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో చేపట్టిన చలో విజయవాడ ఉద్రిక్తతలకు దారితీసింది. రైళ్ల నుండి, బస్సుల నుండి టికెట్లు కొనుగోలు చేసి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారు. ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు జి.బేబీరాణి, సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి మాట్లాడుతూ, ఆశా కార్యకర్తలకు గత ఆరు ఏళ్ల నుండి వేతనాలు పెంచలేదని ఇదే సందర్భంలో నిత్యవసర సరుకుల ధరలు కొన్ని వందల శాతం పెరిగితున్నాయని చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో ఎలా బ్రతకాలని



ప్రశ్నించారు. తక్షణం ధరలకు అనుగుణంగా ఆశా కార్యకర్తలకు కనీస వేతనాలు 26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆశా కార్యకర్తల శాంతియుత ఆందోళనలను విచ్ఛిన్నం చేయడానికే చర్చలు జరుపుతున్నట్లు నటిస్తుందని విమర్శించారు. ప్రభుత్వం అంగీకరించిన మినిట్స్ మేరకు గ్రాడ్యుటీ, మేటర్నిటీ లీవ్, ఉద్యోగ విరమణ కాలపరిమితి జీవోలను తక్షణం విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాప, మణి, సత్యవతి, ధనలక్ష్మి, కృపారాణి, పాపయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు వంద రోజులు

# పని కల్పించాలి

**హలహర్వి మార్చి 06 సూర్య న్యూస్** జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కూలీలకు వంద రోజులు పని దినాలు కల్పించాలని జిల్లా డ్వామా పీడీ వెంకటరమణయ్య అధికారులు




ఆదేశించారు. గురువారం హలహర్వి మండలం చింతకుంట గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసివి నేపథ్యంలోనే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో కూలీలకు ఉదయం 10 గంటలోపే పనులు ముగించేలా చూడాలన్నారు. రోజుకో 300 రూపాయలు వేతనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో నీటి వసతి,నీడ ఉండేలా షెడ్స్ ఏర్పాటు చేయాలన్నారు. ప్రథమ చికిత్స కీట్లు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలిని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ చక్రవర్తి, ఈసీ దేవదాసు,టీఏలు బూర్లు రాముడు, హంపయ్య,రఘువీరా,నాగరాజు వీరేంద్ర,ఫీల్డ్ అసిస్టెంట్లు మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ

# దంతవైద్యుల దినోత్సవం

**డాక్టర్ అడ్డాల సేవలు యువతకు ఆదర్శనీయం అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు**

**కాకినాడ బ్యూరో మార్చి 06సూర్య న్యూస్** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు



ఆదిత్య డిగ్రీ మరియు పీ జీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దంత వైద్యులు కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల. సత్యనారాయణ ను అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ నాయుడు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాయుడు మాట్లాడుతూ డా. అడ్డాల సత్యనారాయణ సేవలు యువతకు ఆదర్శమని అన్నారు. డా. అడ్డాల గత 26 సంవత్సరాలుగా కాకినాడ మరియు పరిసర గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందిస్తున్నారని కొనియాడారు. డా. అడ్డాల సత్యనారాయణ మాట్లాడుతూ"ప్రతి సంవత్సరం మార్చి 6న అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవం జరుపుకుంటామని దంతవైద్యుల సేవలను గుర్తించే మరియు నోటి ఆరోగ్యం గురించి అవగాహన కల్పించేందుకు నిర్వహించబడుతుంది అని అన్నారు. దంత వైద్యం లో ఇప్పుడు ఎంతో ఆధునీకరణ చోటుచేసుకున్నదని దంతాలు ఎంత పాడయిన కూడా తీయకుండా కాపాడే వైద్య పరికరాలు ఇప్పుడు ఉన్నాయని మంచి నోటి ఆరోగ్యం వలన మన శరీర ఆరోగ్యం కూడా బాగుంటుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డా. నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రటరీ డా. నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు , గౌరీ ప్రియ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ జిల్లా అధ్యక్షుని జన్మ దిన వేడుకలు

**జగ్గయ్యపేట మార్చి06 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ జన్మదిన సందర్భంగా గురువారం జగ్గయ్యపేట నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలు కేక్ కట్ చేసుకొని



మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకుల కీసర రాంబాబు,జిల్లా నాయకులు అన్నెపాగా శ్రీకాంత్, జగ్గయ్యపేట పట్టణ అధ్యక్షులు యాపంగు రాజా, నియోజకవర్గ నాయకులు బొడ్డు మల్లికార్జున, పసుపులేటి శ్రీకృష్ణ, మేడూరి వెంకటేశ్వరరావు, కరంచంద్, జి షణ్ముఖ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగహన సదస్సు:ఎస్సై దిలీప్ కుమార్

**ఆలూరు మార్చి 06 సూర్య న్యూస్ :** మహిళలు, బాలికల పై దేశం లో రోజు జోజుకు సైబర్ నేరాలు అగ్రెత్యాలు ఎక్కువ అవుతున్నాయని గురువారం ఆలూరు సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ విద్యార్థులకు ఆలూరు పోలీస్ స్టేషన్ నందు అవగాహన సదస్సు నిర్వహించారు. సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ మహిళలు, విద్యార్థుల పైన ఎవరైనా సైబర్ నేరాలు,



వికృతచేష్టాలు అఘాయిత్యాలకు పాల్పడితే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమం లో హెడ్ కానిస్టేబుల్ జానివాకర్,పోలీస్ సిబ్బంది, రాఘవేంద్ర, వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ల విద్యార్థులు పాల్గొన్నారు.

## కూలీలు ఉపాధి పని రోజులను ఉపయోగించుకోవాలి

**ఉపాధి పనులను పరిశీలించిన ఆలూరు క్లస్టర్ ఏపీడి పద్మ**

**చిప్పగిరి మార్చి 06 సూర్య న్యూస్** గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీలు 100 రోజుల పని దినాలను ఉపయోగించుకోవాలని ఆలూరు క్లస్టర్ ఏపీడి పద్మ తెలిపారు. గురువారం ఆమె మండల పరిధిలోని నగరడోన గ్రామంలో పొలాల్లో నీటి గుంతల పనులను ఏపీఓ జుబేర్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె కూలీలతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కేటాయించిన వంద రోజులు ఉపాధి కూలీలను ప్రతి ఒక్కరు వినియోగించాలని తెలిపారు. పెండింగ్ లో ఉన్న కూలీలన్నీ ఒక వారంలోపు కూలీల ఖాతాల్లో






ప్రభుత్వం జమ చేస్తుందన్నారు. పనులు చేసేటప్పుడు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయని కూలీలను అడిగి తెలుసుకున్నారు. ఎండలు అధికంగా ఉండడంతో ఉదయం ఆరు గంటల నుండి పనులు మొదలుపెట్టి ఎండ్ అయ్యే సమయానికి కూలీలు క్షేమంగా ఇంటికి వెళ్లాలనీ సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో వలసలు లేకుండా చూసుకుంటూ ప్రతి ఒక్కరికి వంద రోజుల ఉపాధి పనులను కల్పించాలని ఏపీఓ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ మారుతి, నగరడోన ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మన్న పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత నీకు ఎక్కడిది జగన్

**జైలుకి - బెయిల్ కి మధ్య ఊగిసలాడే వ్యక్తి... తల్లికి - చెల్లికి న్యాయం చేయలేని అహంకారి పులివెందుల ఎమ్మెల్యే జగన్**

**గుంతకల్ నియోజకవర్గ నాయకుడు వాసగిరి మణికంఠ: గుత్తి మండల అధ్యక్షుడు పోతురాజు**

**పామిడి మార్చి 06 సూర్య న్యూస్** గుత్తి పట్టణం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు గురువారం జనసేన నేత వాసగిరి మణికంఠ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. జనసేన నేతలు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ప్రజల తిరస్కారంతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా సాధించని పులివెందల ఎమ్మెల్యే వైయస్ జగన్ తన అహంకారపూరితమైన మాటలతో ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత నీకెక్కడిది అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. జైలు కి బెయిల్ కి మధ్య ఊగిసలాడే వ్యక్తి, తల్లిని - చెల్లిని గౌరవించని అహంకారి, గత ఐదు సంవత్సరాల ఆయన నియంత పాలనకు ప్రజలు చరమగీతం పాడిన బుద్ధిరాని అహంకారి, గత పది సంవత్సరాలుగా తన అద్భుతమైనటువంటి పోరాటపటిమతో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యాన్ని ప్రజలని గౌరవిస్తూ తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారబోసి ప్రజాభిమానంతో భారతదేశంలోనే ఏ నేత కూడా సాధించని 100% స్ట్రైక్ రేట్ తో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ ను




విమర్శించడం జగన్ అహంకారానికి నిదర్శనమని తీవ్ర స్థాయిలో ఖండించారు, 15 సంవత్సరాలు ప్రధానిగా ఉన్న ప్రపంచ శ్రేణి నాయకుడు భరతజాతి ముద్దుబిడ్డ నరేంద్ర మోదీ చేతనే ప్రత్యేక ప్రశంసలు అందుకున్న వ్యక్తి పవన్ కళ్యాణ్, కేవలం 9 నెలల్లో పంచాయతీరాజ్ శాఖ ద్వారా చేస్తున్న అభివృద్ధికి, 13300 కు పైగా ఒకేరోజు నిర్వహించిన గ్రామసభలకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లోనే స్థానం సంపాదించి జాతీయస్థాయి నేతగా అనతి కాలంలోనే పేరు సంపాదించడాన్ని జీర్ణించుకోలేని పులివెందుల ఎమ్మెల్యే జగన్ మతి భ్రమించి మాట్లాడిన మాటలను ఉపసంహరించుకోవాలి, లేదంటే రాబోయే రోజుల్లో ప్రజలు పూర్తిగా ఇంటికే పరిమితం చేస్తారని, ఇకనైనా పులివెందుల ఎమ్మెల్యేగా అసెంబ్లీలో ప్రజల పక్షాన మాట్లాడాలని, లేకుంటే ఆ పదవికి రాజీనామా చేయాలని జనసేన నేతలు హితవు పలికారు ఈ కార్యక్రమంలో చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ సీనియర్ నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, వెంకటపతి నాయుడు, గోరంట్ల నాగయ్య రాయల్, మిద్దె ఓబులేసు, రామాంజనేయులు, హసన్, గుజిరి రామంజి, అమర్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
శుక్రవారం 07 మార్చి, 2025

## మా ఇంటిని కబ్జాకోరుల నుంచి

# కాపాడండి

**షాపుల అద్దెదారుల నుంచి ప్రాణహాని**

**సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు వృద్ధ దంపతుల మొర**

**విజయవాడ మార్చి 06 సూర్య న్యూస్ :** తమ భవనంలోని షాపుల్లో అద్దెకు వుంటున్నవారు తమ భవనాన్ని కబ్జా చేసేందుకుప్రయత్నిస్తున్నారని, వారి నుంచి తమకు



ప్రాణహాని వుందని, తమను సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లు రక్షించాలని వృద్ధదంపతులు మద్దుల దామోదరం, మద్దుల లక్ష్మీ అనంత రాజేశ్వరి ఆవేదన వ్యక్తంచేసారు. గురువారం వన్ టౌన్ తారాపేట పీనా మొహమ్మద్ వీధిలోని తమ భవనం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతు అద్దెదారులు తమను అష్టకష్టాలు పెడుతున్నారని చెప్పారు. మద్దుల దామోదరం మాట్లాడుతు 70ఏళ్ల వృద్ధుడినైన తనపై షాపుల అద్దెదారులు మానుకొండ శ్రీనివాస్, మిరియాల హరీష్, అల్లాడ నరసింహారావు ఒక పథకం ప్రకారం తమపైఅక్రమ కేసు పెట్టారని అన్నారు. తాము ఈ పాతబిల్డింగ్ స్థానంలో కొత్త నిర్మాణం చేపడతామని గతంలో అద్దెదారులకు చెప్పామని, వారు కోరినట్లుగా దఫదఫాలుగా రెండు సంవత్సరాలు టైం ఇచ్చామని చెప్పారు. తాము షాపులు ఖాళీచేసి ఇస్తామని వారు తమకు వ్రాసి ఇచ్చారని, అయితే దుర్బుద్ధితో వారు ఇప్పుడు వృద్ధులమైన మేము చనిపోతే ఆ స్థలాన్ని తమ సొంతం చేసుకునేందుకు కుట్ర పన్నారని ఆవేదన వ్యక్తంచేసారు. తాము షాపులు ఖాళీచేసేసామని చెప్పిన అద్దెదారులు తాము జెసిబితో షాపులు తొలగించాలని చూసినపుడు ఆయా షాపుల్లో కొంత సామాన్లు ఉంచడం చూసి ఖంగుతిన్నామని, ,వెంటనే షాపుల కూల్చివేతను ఆపేసామని చెప్పారు. అయితే అప్పటికే పథకం ప్రకారం కుట్రతో వున్న అద్దెదారులు తమ షాపులను అక్రమంగా కూలగొట్టినట్లు వన్ టౌన్ పోలీసుస్టేషన్లో కేసు పెట్టారని అన్నారు. తమకు షాపుల అద్దెదారులు చేసిన నమ్మకద్రోహం విషయమై వన్ టౌన్ పోలీసులకు తెలియచేసామని, అయితే వారు తమ ఫిర్యాదును తీసుకోవడం లేదని, తమను తమ స్థలం వద్దకు వెళ్లవద్దంటున్నారని ఆవేదన వ్యక్తంచేసారు. తమను తీవ్రమైన మానసిక ఆందోళనకు గురిచేసి తాము చనిపోయేలా చేసి కోట్లాది రూపాయల విలువైన తమ పాత భవనాన్ని అందులోని షాపులను కబ్జా చేసేందుకు అద్దెదారులు పన్నాగం పన్నారని వివరించారు. ఈలోగా అద్దెదారులు అనధికారికంగా మళ్లీ షాపుల గోడలు కడుతున్నారని చెప్పారు. మా ఏకైక కుమారుడు అమెరికాలో వుంటున్నాడని, మేము ఈ ఆవేదనతో మరణిస్తే తమ స్థలాన్ని కబ్జా చేయాలని అద్దెదారులు శ్రీనివాస్, హరీష్, నరసింహారావు చూస్తున్నారని చెప్పారు. మానుకొండ శ్రీనివాస్ భార్య చాముండేశ్వరి తమను ఎంతో వేధిస్తున్నారని, జనసేన నాయకుల పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని వారు చెప్పారు. గుంటూరు జనసేన పార్టీ ఆఫీసు నుంచి వీర మహిళలుగా వచ్చామని చెబుతూ తమను బెదిరిస్తున్నారని వారు చెప్పారు. ఈ విషయమై తమకు న్యాయంచేసి తమను కాపాడాలని సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లను వేడుకుంటున్నామని చెప్పారు.

# బాబు వ్యాఖ్యలు బాధకరం

**మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి**

**మంత్రాలయం మార్చి 06 సూర్య న్యూస్** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వైఎస్సార్సీపీ వాళ్లకి పని చేస్తే పాముకు పాలు పోసినట్లే అని




వ్యాఖ్యానించడం చాలా బాధకరమని మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి అన్నారు. గురువారం ఆయన ఫోన్లో మీడియాతో మాట్లాడుతూ వైఎస్సార్, వై. ఎస్. జగన్ మోహన్ రెడ్డి పాలనలో ఏ రోజు కూడా ఇలా మాట్లాడలేదని ఆలోచన చేయలేదని అన్నారు. కులం, మతం, ప్రాంతం, రాజకీయాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైఎస్సార్ కుటుంబానికే దక్కుతుందని కొనియాడారు. ప్రజలు తమకు అధికారం ఇచ్చారు కాబట్టి మంచి చేయాలని కోరారు. హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం వచ్చిన రోజు నుంచి వైఎస్సార్సీపీ సోషల్ మీడియా కార్యకర్తలు, వైఎస్సార్సీపీ శ్రేణులు లక్ష్యంగా కేసులు నమోదు చేసి వేధింపులకు గురి చేయడం ఇలాంటి సాంప్రదాయం మంచి పద్దతి కాదని హెచ్చరించారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదని ప్రజలకు మంచి చేసి గుర్తింపు పొందాలన్నారు.

## వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో

# నినాదాలు చేస్తున్న దృశ్యం

**విగ్రహ ప్రతిష్టాపన అనంతరం అధ్యక్షులు బండి తదితరులను సన్మానిస్తున్న దృశ్యం**

**రాయదుర్గం మార్చి 06 సూర్య న్యూస్ :** మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్టాపన రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి





క్రిష్టప్ప ఆధ్వర్యంలో మహర్షి వాల్మీకి విగ్రహ పునరుద్ధరణ ప్రతిష్టాపన గావించారు. గురువా రం పట్టణంలోని కోటలో మారెమ్మ దేవాలయం వద్దనున్న వాల్మీకి కళ్యాణ మండపం ఆవరణలో అధ్య క్షుడు బండి ఎమ్మెల్యే తనయుడు కాలవ భరత్, ఆ సేవాసమితి ఉపాధ్యక్షుడు మలకన్న, ఉప కార్యదర్శి నారాయణస్వామి, సభ్యులు, మిత్రులతో కలిసి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అధ్యక్షులు, సభ్యులు అర్చకుల మంత్రోచ్ఛారణ, వేదమంత్రాలతో ప్రత్యేక పూజల అనంతరం మహర్షి విగ్రహమును ఆవిష్కరించి వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తదితర అంశాలపై నినాదాలు చేశారు. విగ్రహ ప్రతిష్టాపన అనంతరం ఆయన కార్యక్రమంకు హాజరైన వారందరితో కలిసి వాల్మీకి కళ్యాణ మండపం పునరుద్ధరణ పనులను పరిశీలించి త్వరగా పనులను పూర్తి చేస్తే కళ్యాణ మండపం ప్రారంభోత్సవం చేసుకోవచ్చని సభ్యులకు తెలిపారు. కార్యక్రమం హాజరైన వారందరికీ అధ్యక్షుల వారి ఆధ్వర్యంలో అల్పాహార విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయ వెంకటేశులు, బోయపాటి ప్రకాష్, ఆ సేవా సమితి ఉప కార్యదర్శిలు పై తోట రఘు, సంజీవ, సభ్యులు అజయ్ టైలర్ రఘు, మాజీ కౌన్సిలర్ తిప్పేస్వామి, ట్రాక్టర్ తిప్పేస్వామి, తిప్పయ్య, సిద్ధలింగప్ప, తిప్పేస్వామి, పై తోట ముత్తయ్య, రాముడు, పైతోట అంజి, ముద్దుల రామాంజి, హనుమంతరాయుడు, లాలుస్వామి, మిత్రులు పైగిరి హమాలి యూనియన్ అధ్యక్షులు కురబ గురుమాల్ శ్రీనివాసులు, విశ్రాంతి ఉద్యోగి గొల్లగోపాల్, లక్ష్మీనారాయణ హమాలి యూనియన్ సభ్యులు నాగరాజు, బండి గొల్ల నాగరాజు, సభ్యులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ మోదుగుల నర్సయ్య కు విప్లవ జోహార్లు

**అమరుల ఆశయ సాధనకై ఉద్యమిద్దాం - సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ**

**మహబూబాబాద్ మార్చి 06 సూర్య న్యూస్:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ బాలాజీ పేట సీనియర్ గ్రామ కమిటీ సభ్యుడు కామ్రేడ్ మోదుగుల నర్సయ్య సంతాప సభ మార్చి 6 గురువారం బాలాజీ పేట గ్రామంలో సిపిఐ ఎమ్ ఎల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా నాయకులు తోకల వెంకన్న అధ్యక్షతన జరిపారు. ఈ సభలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, రాష్ట్ర నాయకులు బండారు ఐలయ్య, నందగిరి వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ నరసయ్య తల్లి శాంతమ్మ పార్టీలో క్రియాశీలక పాత్ర పోషిస్తూ అనేక ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. శత్రువుల దాడులను అధిగమించి తప్పుడు కేసులు లెక్కచేయ్యకుండా జైలు జీవితాన్ని గడిపి ఉద్యమంలో కొనసాగుతు దృఢంగా నిలబడ్డారు. ఈ క్రమంలో తల్లి వారసత్వం కామ్రేడ్ నర్సయ్య కూడా విద్యార్థి దశ నుండి విప్లవోద్యమాలకు ఆకర్షతుడై సిపిఐ ఎంఎల్ పార్టీలో సభ్యునిగా చేరి ఈ ప్రాంతంలో జరిగే అనేక ప్రజా పోరాటాలలో ముఖ్య భూమిక పోషించాడు. నూతనంగా ఏర్పడ్డ బాలాజీ పేట గ్రామపంచాయతీలో పార్టీ లో నిజాయితీగా పనిచేస్తూ యువజన రంగంలో చురుకైన పాత్రను



పోషించాడు. అనేక ఆటుపోట్లను ఎదుర్కొని పార్టీ విప్లవ రాజకీయాలను అణువణువునా జర్నించుకున్న వ్యక్తి కామ్రేడ్ నర్సయ్య. పార్టీని ఎవరు విమర్శించిన ప్రశ్నించి ఎదురు తిరిగి ధైర్యంగా మాట్లాడే వ్యక్తి. నికార్సైన విప్లవ పార్టీ సభ్యుడిగా కొనసాగాడని వారు అన్నారు. నేటి సమాజంలో యువత అనేక రకాల తప్పుడు మార్గంలో ప్రయాణిస్తున్నటువంటి సందర్భంలో కామ్రేడ్ నరసయ్య పేద ప్రజల పక్షాన పోరాడుతున్నటువంటి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాజకీయాల వెంట నిలబడడం గొప్ప విషయమని వారన్నారు. ఇలాంటి కామ్రేడ్ భౌతికంగా మన నుండి దూరం కావడం బాధాకరమని కామ్రేడ్ నరసయ్య ఏ రాజకీయాల కోసమైతే చివరి వరకు నిలబడ్డాడో ఆ రాజకీయాలను తుదకంట తీసుకెళ్లడమే కామ్రేడ్ నరసయ్యకు అర్పించే నిజమైన నివ్వాలని వారు పేర్కొన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ ఎం ఎల్ డెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ.ఎం యాకన్న. నేతగాని రాకేష్ తుడుం వీరభద్రం. రామచంద్రపు మురళి. గుడిపోయిన రమేష్. పిఓడబ్ల్యూ నాయకురాలు సింగన బోయిన సునీత. ఎర్రమళ్ళ వెంకన్న. కొత్త రామదాసు. రేపాకుల రాజు లాకావత్ హరి సింగ్. విడబోయిన వీరభద్రం. నిమ్మరబోయిన సహదేవ్. ఈడ బో ఈ న.సుగుణ . ఏర్ని సురేష్ చెక్కల వెంకన్న. ఖుషిని జోగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియు మండల కార్య దర్శి ఎస్.భగత్ ఖండన

**దేవరపల్లి మార్చి 06 సూర్య న్యూస్:** ఆశావర్కర్ల చలో విజయవాడ కార్యక్రమం పై ప్రభుత్వం నిర్బంధం విధించడాని సిఐటియు మండల కార్యదర్శి ఎస్ భగత్ ఖండించారు



గురువారం చలో విజయవాడ వెళుతున్న ఆశ వర్కర్లను అక్రమంగా నిర్బంధించి న దేవరపల్లి పోలీస్ స్టేషన్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా భగత్ మాట్లాడుతూ న్యాయమైన కోర్కెల కోసం చలో విజయవాడ వెళ్తున్న ఆశ వర్కర్లును దౌర్జన్యంగా బెదిరించి వాహనాల నుండి దింపి వేయడం దారుణం అన్నారు స్టేషన్లో అక్రమంగా నిర్బంధించడం ద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం గత ప్రభుత్వ పద్ధతులను ఉద్యమాల విషయంలో అనుసరిస్తుందని అన్నారు. ఆశ వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు పెరిగిపోతున్న పని భారాన్ని అరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అయినపర్తి శ్రీనివాసరావు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కే రత్నాజీ ఆశ యూనియన్ నాయకులు తొర్లపాటి ఇందిరా టిమోదమ్మ ఏ ప్రసన్న కే సత్యవతి ఆర్ భారతి తదితరులు పాల్గొన్నారు నిరసన అనంతరం నిర్బంధంలోకి తీసుకున్న వారిని విడుదల చేశారు.

## ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశాల కోసం

# దరఖాస్తు చేసుకోండి

**ప్రిన్సిపాల్ వంశీ మోహన్ రావు**

**సి.బెళగల్ మార్చి 06 సూర్య న్యూస్** మండలంలోని ఆదర్శ పాఠశాలలో ఆరవ తరగతి చదువుటకు 2025-2026 సంవత్సరానికి గాను ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల



చేసింది, ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రక టనలో తెలియజేశా రు. దరఖాస్తు చేసు కోవడా నికి సమయం 31-02-2025 నుండి 31-03-2025 వరకు ఉంటుం దని దరఖాస్తు రుసుము ఓసి,బిసి విద్యార్థులకు 150 రూపాయలు, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు 75 రూపాయలు రుసుమ ఉంటుందని దరఖాస్తు చేసే సమయంలో విద్యార్థులు కలర్ ఫోటో, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, క్యాస్ట్ సర్టిఫికేట్, ఇన్కమ్ సర్టిఫికేట్ మొదలగునవి అందుబాటులో ఉంచుకోవాలని దరఖాస్తు చేసుకున్న వారికి ఏప్రిల్ నెలలో 20వ తారీకు ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారని, పాఠశాలలో చేరుటకు అర్హత మార్కులను 30 మార్కులు కేటాయించారు. ఈ అవకాశాన్ని సి.బెళగల్ మండల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

## అగ్ని ప్రమాదం బాధితులను ఓదార్చిన..

# ఐక్యం ఫౌండేషన్

**కృష్ణా /బ్యూరో మచిలీపట్నం మార్చి 06 సూర్య న్యూస్ :** కృష్ణ జిల్లా మచిలీపట్నం లోని మూడు స్తంభాలు సెంటర్ సుబ్రమణ్యం స్వామి వారి దేవస్థానం సమీపంలో నివాసం ఉంటున్న జయమ్మ అనే వృద్ధురాలు కూలీ పనులు చేసుకుంటూ ఉంటారు. గ్యాస్ సిలిండరు పేలి పెద్ద ఎత్తున మంటలు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో బాధితుల విలువైన పత్రాలు పూర్తి గా అగ్ని కి ఆహుతి అయ్యాయి కట్టు బట్టలతో



బాధితులు మిగిలి ఉండడం చాలా చూపరులను కలించివేస్తుంది విషయం తెలుసుకున్న ఐక్య ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ శ్వేతా తన బృందంతో సంఘటన స్థలానికి వెళ్లి బాధితులను ఓదార్చి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలం(దేవస్థానం) మార్చి 06 సూర్య న్యూస్ :** లోకకల్యాణంకోసం దేవస్థానం గురువారం ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి



విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతి పూజను జరిపించ బడింది. ఆ తరువాత దత్తాత్రేయ స్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజినగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయ స్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహ సరస్వతి స్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

# జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**కడప జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త తాతంశెట్టి నాగేంద్ర**

**ప్రొద్దుటూరు మార్చి 06 సూర్య న్యూస్:** ఈనెల 14వ తేదీన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఎమ్మెల్యేగా పట్టం కట్టిన పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవానికి ప్రొద్దుటూరు నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో జనసైనికులు ఆవిర్భవ సభకు చేరుకొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కడప పార్లమెంట్ సమన్వయకర్త తాతంశెట్టి నాగేంద్ర పిలుపు నిచ్చారు. గురువారం స్థానిక శ్రీనివాస నగర్ లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆవిర్భావ సభకు సంబంధించిన పోస్టర్లను వారు నియోజకవర్గ జనసేన నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి గా పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత పెద్ద పండుగలా జరుపుకునే కార్యక్రమం ఈ జనసేన పార్టీ ఆవిర్భావ సభ అని, ఇందుకు కేంద్ర స్థాయిలో మన పార్టీ బలాన్ని జనసేన నాయకుల సత్తా చాటి చెప్పే విధంగా పనిచేయాలని జనసేన నాయకులకు పిలుపు నిచ్చారు. అదేవిధంగా జనసేన పార్టీలో పని చేసే ప్రతి ఒక్కరికి పవన్




కళ్యాణ్ సముచిత స్థానం కల్పిస్తారని, పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఏటువంటి ఇబ్బందులు పడకుండా పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమానికి వెళ్లే ప్రతి జన సైనికుడికి కూడా సంబంధిత సదుపాయాలను ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎక్కువ, తక్కువ అనే మాటలు మాట్లాడారని, అలా మాట్లాడే ముందు ఆయన గతం గుర్తు చేసుకోవాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మతిస్థిమితం సరిగ్గా లేదని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వైజాగ్ వాల్తేరు లోని హాస్పిటల్ లో మంచి మనస్సుతో జగన్ కు చికిత్స చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కడప నగర జనసేన నాయకులు రమణ, రంజిత్, రమణయ్య, ప్రొద్దుటూరు పిఓసి పత్తి శివకళ్యాణ్, ప్రొద్దుటూరు జన సైనికులు జిలానీ బాష, మాదాసు మురళీ, మంచి శివ,, సుంకర మురళీ, సంజీవ్, షోయబ్, రామారావు, మధు రాయల్, రంగ, సిద్దిఖ్, సహదేవ్, లక్ష్మణ్, ప్రసాద్ రామాజీ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### దాతను సన్మానించిన...

# శ్రీకాళహస్తి దేవస్థానం

**నంద్యాల మార్చి 06 సూర్య న్యూస్ :** పంచభూత లింగాలలో వాయువుకు (గాలి )ప్రసిద్ధి చెంది, రాహు కేతు పూజలకు ప్రసిద్ధిగాంచి, దక్షిణ కైలాసంగా భారతదేశంలో తొలి శైవ



క్షేత్రంగా విరాజి లుతున్న శ్రీ కాళహస్తి క్షేత్రం తిరుపతి జిల్లా నందు 2025 మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా దేవ స్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "అభినందన సభ "కార్యక్రమం లో మార్కెట్ ప్రసాద్ కు దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో మరియు మెమెంటు ఇచ్చి ఘనంగా సన్మానించారు. కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని కూరగాయల వితరణచేస్తూ, దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న మార్కెట్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి మరియు ఎ ఎమ్ సీ మాజీ చైర్మన్ ఆర్ చెంచయ్య. శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహా మూర్తి. వన్ టౌన్ సీఐ గోపీనాద్. తొట్టంబడి సీఐ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

### రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు

# మొగ్గుచూపాలి

**రసాయనక ఎరువులు, క్రిమిసంహారక మందులకు స్వస్తి చెప్పండి**

**: జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల మార్చి 06 సూర్య న్యూస్** జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టరేట్లోని








పిజిఆర్ ఎస్ హాల్ లో రైతు సాధికారిక సంస్థ - ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని రైతు సంఘాల సభ్యులను, రైతులను ప్రోత్సహించారు. జిల్లా వ్యవ సాయ అధికారి మురళీకృష్ణ, ఉద్యానవన శాఖ అధికారి నాగ రాజు, జిల్లా పట్టు పరిశ్రమల అధికారి పరమేశ్వరి, కెవికే సైంటిస్ట్ బాలరాజు, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి తదితర వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లా డుతూ జిల్లాలోని రైతులందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపేందుకు ముందుకు రావాలని సూచించారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందుల వల్ల సారవంతమైన భూమి నిస్సారమై పోవడమే కాకుండా మనిషి ఆరోగ్యం కూడా దెబ్బ తినే సందర్భాలు అనేకం ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా కిడ్నీలు, ఊపిరితిత్తులు దెబ్బతిని మానవ జీవిత కాలం త్వరగా ముగిసిపోయే అవకాశాలున్నాయన్నారు. ఆహారపు అలవాట్లు సరిగ్గా పాటించకపోతే భవిష్యత్తులో భావితరాల వారు తీవ్ర అనారోగ్య ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. పూర్వపు రోజుల్లో మట్టి పాత్రల్లో ఆహార పదార్థాలు వండి సేవించే వారని, ప్రస్తుత రోజుల్లో ప్రెషర్ కుక్కర్లలో ఆహార పదార్థాలు వండడం వల్ల సంబంధిత మెటల్ నెమ్మదిగా ఆహార పదార్థాల్లో చేరి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులను అనుసరించడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు అనారోగ్య పరిస్థితులు దరిచేరవన్నారు. ప్రకృతి వ్యవసాయంలో శ్రమ అధికంగా ఉన్నప్పటికీ తక్కువ పెట్టుబడితో పంటలు పండించుకునే అవకాశం ఉంటుందని రైతులందరూ ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరించే స్థాయికి రావాలని సూచించారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటలకు వేల్యూ ఎడిషన్ జత చేసి బ్రాండింగ్ తో మార్కెటింగ్ సౌకర్యం కలిగిస్తే అధిక లాభాలు ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. రానున్న రోజుల్లో నాణ్యమైన ఉత్పత్తులతో పాటు బ్రాండింగ్ ఇవ్వగలిగే స్థాయికి జిల్లా రైతులు రావాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 1633అంగన్వాడీ కేంద్రాలు, 86 సంక్షేమ వసతి గృహాల ఆవరణలో కిచెన్ గార్డులు ఏర్పాటు చేసి ఆకుకూరలు పెంచి ఆహార పదార్థాల్లో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. నంద్యాలను ప్రకృతి వ్యవసాయ జిల్లాగా మార్చేందుకు వ్యవసాయ మరియు అనుబంధ రంగాల అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. అనంతరం ప్రకృతి వ్యవసాయంపై అధికారులు, శాస్త్రవేత్తలు వ్యవసాయ విధానాల పద్ధతులపై అవగాహన కల్పించారు.అంతకుముందు ప్రకృతి వ్యవసాయాన్ని అనుసరిస్తున్న రైతులు బాల మద్దిలేటి, పగడం వెంకటేశ్వర్లు, మార్తమ్మ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో దేశవాళి వరి విత్తనాల్లో ఎన్నో పోషక విలువలు ఉన్నాయన్నారు. పిల్లాయి సాంబ, పొంగారు పొంగారు రైస్, మైసూర్ మల్లిక చిట్టి, చిట్టి ముత్యాలు, కాలనమ్మ , శివుని సాంబ తదితర పదిరకాల దేశవాళి విత్తనాల గురించి రైతులకు వివరించారు. జిల్లాలో విలేజ్ మాల్ ఏర్పాటు చేస్తే అన్ని రకాల విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు వారు తెలిపారు. అంతకుముందు ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను కలెక్టర్ పరిశీలించారు.

### అగ్నిప్రమాద బాధితురాలకు

# కామన్ మేన్ సేవాదళ్ ఆర్థిక సాయం

**కొత్తపేట మార్చి 06 సూర్య న్యూస్** మండల పరిధిలో ని వానపల్లి గాంధీనగర్ గ్రామానికి చెందిన తాడి మంగాదేవి అనే మహిళ కొద్దిరోజుల క్రితం వంట చేస్తుండగా ఆకస్మాత్తుగా



పిట్స్ రావడంతో ప్రక్కనే ఉన్న కట్టెల పొయ్యి మీద పడింది. ఈ ఘటనలో ఆమె శరీరం సుమారు 70% వరకు కాలిపో యి తీవ్రంగా గాయపడింది. ఆమె కుటుంబం ఆర్థికంగా నిరుపేద కావడంతో వైద్య ఖర్చులు భరించడానికి తీవ్రం గా ఇబ్బంది పడుతున్నారనే విషయాన్ని ఆ గ్రామంలోని యువకులు కామన్ మేన్ సేవాదళ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన సేవాదళ్ సభ్యులు, మంగాదేవికి మెరుగైన చికిత్స అందించేందుకు ఆమె కుటుంబానికి పది వేలు రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బొక్కా ప్రసాద్,వక్కపట్ల చంద్రశేఖర్, గునపాటి రమేష్, ముషిణి వెంకట రమణ,కముజు శ్రీనివాస్, దాకారపు నాగేంద్ర,ఇసినేపల్లి దుర్గా ప్రసాద్,అంబటి సాగర్,బొక్కా పల్లంశెట్టి,కముజు వరప్రసాద్, గౌతమ్,సత్తిపండు, మల్లిపూడి బాబీ, కొనాల కార్తీక్, కొల్లాటి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

### సాధారణ తనిఖీ లో భాగంగా కొత్తపేట డిఎస్పీ కార్యాలయాన్ని...

# సందర్శించిన జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు

**కొత్తపేట మార్చి 06 సూర్య న్యూస్ :** కొత్తపేట డియస్ పి ఆఫీస్ నందు అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ బి కృష్ణారావు ఆకస్మిక తనిఖీ చేపట్టారు.గత మూడు సంవత్సరాల నుండి కేసులన్నిటిని తనిఖీ చేసి రివ్యూ చేపట్టి అన్ని కేసులు సక్రమంగా ఉన్నాయని వెల్లడించారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ అంతర్వేది లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం మరియు కొత్తపేట సంక్రాంతి ప్రభల ఉత్సవాలను పోలీసు శాఖ సక్రమంగా జరిగేలా నిర్వహించిందని ఉత్సవాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు వ్యవస్థ చాలా కష్టపడి పని చేశారని వారినిఅభినందించారు.జిల్లావ్యాప్తంగా 960 సీసీ కెమెరాలను అమర్చి వాటి ద్వారా క్రైమ్ రేట్ ను తగ్గించే



టెక్నాలజీ వ్యవస్థను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా పెట్టి రాత్రి సమయంలో అనుమానితులు నేరస్తులు దొంగల కదలికలను పసిగట్టేందుకు ఈ సరికొత్త వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు పత్రికాముఖంగా వెల్లడించారు.ఈ టెక్నాలజీ సాయంతో నేరస్థులను నేరం చేయకముందే అరెస్టు చేసే అవకాశం ఉందని దాని వలన క్రైమ్ రేట్ ను పూర్తిగా అరికట్టవచ్చని తెలిపారు. ప్రతీ పోలీస్ స్టేషన్ కు నూతన టెక్నాలజీతో రూపొందించిన మొబైల్ స్కానర్ లను అందజేశారని వాటి ద్వారా పాత నేరస్తుల ఫింగర్ ప్రింట్స్ ఐరిస్ ద్వారా కూడా నేరస్థులు గుర్తించవచ్చని దీనివలన నేరస్థులను పట్టుకోవడం చాలా సులువు అవుతుందని ఆయన తెలిపారు.

### ఎస్సీ రైతులకు ఉద్యాన పంటల సాగుపై మెలకువలు మరియు

## ప్రభుత్వ రాయితీ పై అవగాహన కార్యక్రమం

**బుక్కరాయసముద్రం మార్చి 06 సూర్య న్యూస్** మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఎస్సీ కాలనీలో నందు ఎస్సీ రైతులకు ఉద్యాన పంటల సాగు పై మెలకువలు మరియు



ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న వివిధ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ సీనియర్ ఉద్యాన శాస్త్రవేత్త డాక్టర్ సుబ్రహ్మణ్యం హాజరై అయ్యి ఉద్యాన పంటలైన కూరగాయలు పూలు పండ్ల తోటల సాగులో మేలైన యాజమైన పద్ధతులు సస్యరక్షణ చర్యలు మరియు మామిడి అరటి చీని దానిమ్మ పంటలో అధిక దిగుబడి నాణ్యత కొరకు చేపట్టవలసిన నూతన వంగడాలు హైబ్రిడ్ రకాలు ఎరువుల యాజమాన్యం మార్కెటింగ్ వాతావరణం అనుకూలంగా పంటల సాగు విషయాలపైన రైతులతో చర్చించారు . ఉద్యాన అధికారి శైలజ ఉద్యాన శాఖ ద్వారా ఎస్సీ రైతులకు ఎంఐడిహెచ్ పథకం కింద కొత్తగా పండ్ల తోటలు పెట్టుకుని రైతులకు మూడు సంవత్సరాల వరకు మరియు టమోటా పంట సాగు షేకింగ్ విధానం ద్వారా చేసుకున్న రైతులకు 40% రాయితీ ఉద్యాన యాంత్రికరణ ద్వారా ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్స్ మినీ ట్రాక్టర్స్ తైవాన్ స్ప్రేయర్స 50% రాయితీ ఇవ్వబడును అని రైతులకు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో వెంకటాపురం సర్పంచ్ వసంత కుమార్ గ్రామ ఉద్యాన సిబ్బంది కావ్య నరేష్ నేత్ర గ్రామ రైతులు పాల్గొన్నారు.

### మార్చి 8 జరిగే అంతర్జాతీయ లో కథాలత్ సేవలు...

## ఉపయోగించుకోండి: జిల్లా జడ్జ్ సి యామిని

**నెల్లూరు మార్చి 06 సూర్య న్యూస్** మర్చి 8న జరుగు జాతీయ మెగా లోక్ అదాలత్ సేవలను వినియోగించు కోవాలని నెల్లూరు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్





మరియు ప్రధాన న్యాయమూర్తి సి యామిని తెలిపారు. గురువారం జిల్లా జడ్జ్ చాంబర్ నందు పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ కోర్టుకు రాని కేసులు, పెండింగ్ కేసులు, ఖర్చు కాలయాపన లేకుండా అంతిమ తీర్పులనూ ఈ మెగా లోక్ అదాలత్ లో పరిష్కారం ఇస్తారని తెలిపారు. జిల్లాలోని న్యాయస్థానాల న్యాయమూర్తుల ఆధ్వర్యంలో మార్చి 8న నెల్లూరు జిల్లాలోని జరిగే మెగా లత్ నందు సత్వర న్యాయం జరుగుతుందని చెప్పారు. కావలి, వెంకటాచలం, నెల్లూరు, కోవూరు, నాయుడుపేట పరిసర ప్రాంతాలకు సంబంధించి కక్ష దారులు సత్వర న్యాయం కోసం ఈ లోక్ అదాలత్ సేవలను వినియోగించుకోవాలని ఆమె వివరించారు. మెగా లోక్ అదాలత్ లో పరిష్కారమయ్యే కేసుల వివరాలు ఈ విధంగా ఉన్నాయి సివిల్ కేసులు, వివాహానికి సంబంధించిన సమస్యలు,స్థల వివాదాలు, ఆస్తి తగాదాలు, డబ్బులు రికవరీ కి సంబంధించి, కరెంటు,మంచినీటికి సంబంధించిన సమస్యలు,పార్టిషన్ సూట్లు, లేబర్ సమస్యలు, క్రిమినల్ కేసులు, 138 సెక్షన్ లో ఉన్న పలు కేసులకు సంబంధించి పరిష్కారమునకు లోకదాలతో చేర్చబడ్డాయని ఆయన వివరించారు.. ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.

# కనిపించని అవినీతి తిమింగలాలు..!

**అగ్ర తాంబూలం అధికారులది, మోత సచివాలయ సిబ్బంది...!**

**అబద్ధాల పుట్ట టౌన్ ప్లాన్ అధికారులు చిట్టా నోరు విప్పితే అబద్ధం..!**

**విశాఖపట్నం/గోపాలపట్నం మార్చి 06 సూర్య న్యూస్** జీవీఎంసీ,జోన్8,93,94,98 వార్డుల్లో అనాధికారిక నిర్మాణాలు, టీడిఆర్ ముసుగులో అక్రమ నిర్మాణాలు, జీవోలో ఉన్నట్టు రోడ్ల ఉండక్కర్లేదు సెట్ బాక్స్ ఉండక్కర్లేదు యూనిట్ డివోషన్లో సెట్ బాక్సు వీటితో సంబంధం లేదు ఓన్లీ ముడుపులు ఉంటే చాలు జీవోలు చట్టాలు నిబంధనలు వీటితో వీరికి పని లేదు ప్రశ్నిస్తే వీరికి నచ్చిన సమాధానం చెప్తారు అది చట్టబద్ధంగా ఉందో లేదో అవసరం లేదు ప్రజలు వీరికి వెర్రి వాళ్ళ కనిపిస్తున్నారు. యొక్క జూన్ నెట్లోనే భారీగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి ముడుపులు తీసుకుంటు న్నారు అనడానికి నిలువెత్తు సాక్షాలు ఈ అవినీతి నిర్మాణాలే. సచివాలయం సిబ్బంది అనాధికారిక నిర్మాణాలకు కాపాడే ఉద్దేశించి అబద్ధాలు పలుకుతూ బిల్డర్ కు సపోర్టుగా



మాట్లాడుతున్నారు,రాజ్యాంగాన్ని చట్టాలను గౌరవించని ఈ అధికారులు తీరు చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు ఒక బిల్డర్ అక్రమ నిర్మాణం నిర్మిస్తే దానిపైన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు ఆ నిర్మాణానికి అన్నీ ఉన్నాయని అన్ని ఫీజులు కట్టారని తెలియపరుస్తూ ఆ నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు నిజానికి అనుమతులు లేని అక్రమ నిర్మాణాలే కానీ సక్రమంగా ఉన్నాయని అధికారులు సర్టిఫికెట్ ఇస్తున్నారు దీని బట్టి అర్థమవుతుంది అధికారులు ఎన్ని లక్షల రూపాయలు బిల్డర్ దగ్గర తీసుకోకపోతే ఇంత బరితెగింపుగా అబద్ధాలు ఆడతారు నోటీసులు ఇచ్చామంటారు ఆ నోటీసులు జవాబులు ఉండవు సచివాలయ సిబ్బంది సరైన స్పందన ఉండదు ఫిర్యాదు ఇచ్చిన చర్యలు ఉండవు మరి ఇక్కడ వీరి ఉద్యోగాలు ఎందుకు సమయం గడిపేస్తారు వెళ్లిపోతారు ఎక్కడ అక్రమ నిర్మాణాలు అక్కడే విరు అవినీతికి పరాకాష్ట విశాఖ నగరంలో అభివృద్ధి చెందుతున్న అక్రమ నిర్మాణాలే సాక్ష్యం మరి వీరిపై చర్యలు ఉండవా ఎవరు స్పందిస్తారు పై స్థాయి నుంచి కింద స్థాయి అధికారులకు ఇదే తీరు ఉంటే వ్యవస్థలో ఫిర్యాదు తీసుకోబడును లేదా ప్రజా సమస్యల పరిష్కార వేదికలు అవసరం ఏముంది ఉన్న ప్రజలకు మేలు జరిగే అవకాశం లేనప్పుడు వీటిని పెట్టడం ఎందుకు కొంతమంది అవినీతి అధికారులను కట్టడి చేయలేని ఉన్నత స్థాయి అధికారులు చూసి ప్రజలు సిగ్గు పడుతున్నారు,అవినీతి నిరోధక శాఖ ఇంటెలిజెన్స్ వ్యవస్థలు విజిలెన్స్ డిపార్ట్మెంట్లు ఇన్ని వ్యవస్థలు ఉన్న అవినీతి జరుగుతుందంటే అందరికీ సమవాటా ఉందని అర్థం చేసుకోవాలా అని స్థానికులు ప్రజలు ప్రశ్నిస్తున్నారు ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్ సచివాలయం నెంబర్లు528,529,492,491 సింహాచలం రాజా వీధి, ప్రియ గార్డెన్స్, ప్రహ్లాదపురం,విరాట్ నగర్, సచివాలయాల్లో జరుగుతున్న అవినీతి నిర్మాణాలు పై చర్యలు తీసుకొని ప్రభుత్వా ఆదాయానికి గండి కొడుతూ నిబంధనలకు విరుద్ధంగా తీసుకున్న ప్లాన్లకు విరుద్ధంగా నిర్మిస్తున్న ఈ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కమిషనర్ని డిమాండ్ చేస్తున్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు

## ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం

**కౌతాళం మార్చి 06 సూర్య న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి,సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా కళ్ల అద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చూడి ఉల్లిగయ్య మరియు వెంకటపతి రాజు సంబధిత అధికారులు,ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునులు మరియువిద్యార్థులు పాల్గొన్నారు. విద్య,వైద్య మరియు నైపుణ్యం



అభివృద్ధికి కృషి చేస్తుందని,దీనికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని నారా లోకేష్ మంత్రి వర్గంలో విద్య వ్యవస్థలో మార్పులు జరుగుతున్నాయని,చదువుకుంటున్న ప్రతి విద్యార్థిని విద్యార్థులకు అందత్వం లేకుండా ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమములో పాఠశాల చైర్మన్లు లింగేస్, హెచ్.ఎమ్. ఇమ్మనుయాల్,సుధాకర్ సార్ మరియు డాక్టర్లు మొదలగు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

# వివక్షత లేని సమాజాన్ని నిర్మిద్దాం

**గుంతకల్లు రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ హరిప్రసాద్ యాదవ్**

**గుంతకల్లు మార్చి 06 సూర్య న్యూస్ :** పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు గుంతకల్లు రెవెన్యూ డివిజన్ స్థాయిలో జరిగిన ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో గుంతకల్లు రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ యాదవ్ ప్రసంగిస్తూ భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 17 ప్రకారం అంటరానితనాన్ని నిషేధించడం జరిగిందని భారత ప్రభుత్వం 1955 సంవత్సరంలో అంటరానితనం నిషేధం చట్టం తీసుకురావడం జరిగిందని తర్వాత దాన్ని పౌర హక్కుల పరిరక్షణ చట్టంగా పేరు మార్చడం జరిగిందని ఎస్సీ ఎస్టీలు పై జరుగుతున్న అఘాయిత్యాలను అత్యాచారాలను నిరోధించడానికి 1989లో ఎస్సీ ఎస్టీ నిరోధక చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ఈ చట్టం వచ్చి చాలా కాలమైనా ఇప్పటికీ అక్కడక్కడ దళితులపై దాడులు అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయని ఇందుకోసం అభ్యుదయవాదులు ప్రగతిశీల ఆలోచనపరులు



మానవతావాదులు కలిసికట్టుగా ప్రక్షాళనకు ముందుకు సాగాలన్నారు. అలాగే ఎస్సీ జాబితాలో ఉన్న సీరియల్ నెంబర్ 31 మాదాసి కురువ మాదారి కురువలను జీవో నెంబర్ 25 ప్రకారం అనంతపురం, కర్నూలు జిల్లాలో ఎక్కువ శాతం ఉన్నారని తెలపడం జరిగిందని వారు కుల ధ్రువీకరణ పత్రాలను కోరినప్పుడు వారి వివరాలు పరిశీలించి పూర్తి స్థాయి లో విచారణ చేపట్టి వారికి న్యాయం చేయాలని కోరడం జరిగింది. ఇందులో గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ మరియు డిఎస్పి ఆముదాల శ్రీనివాసులు అలాగే డి.ఎల్.డి.వో విజయ లక్ష్మి , తహసీల్దార్ రమాదేవి , ఎంపీడీవో నాగభూషణం గుంతకల్లు రెవిన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవిందు, చకరి రవి ,మల్లికార్జున,ఒకటవ పట్టణ సీఐ మనోహర్ ,రెండవ పట్టణ సిఐ ఏపీ.మస్తాన్ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్ ,కసాపురం ఎస్ఐ వెంకటస్వామి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న ఎనిమిది మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు , సీఐలు, ఎస్ఐలు వివిధ డిపార్ట్మెంట్ కు చెందినటువంటి అధికారులు పాల్గొన్నారు.

### జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## విజయవంతం చేద్దాం:పోతురాజు టోనీ బాబు

**నెల్లూరు మార్చి 06 సూర్య న్యూస్** నగరంలోని స్థానిక జర్నలిస్ట్ భవనం నందు నెల్లూరు జిల్లా జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆంధ్ర రాష్ట్ర పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం



అధ్యక్షులు పోతురాజు టోనీ బాబు ఆధ్వర్యంలో మార్చి 14వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిస్తూ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 14వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు పిఠాపురం లో జరుగుతాయని తెలిపారు. మార్చి 14వ తేదీన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎనిమిదో తేదీ నుండి 12వ తేదీ వరకు ఐదు రోజులపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఎనిమిదో తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకి సన్మాన కార్యక్రమం 9వ తేదీ జనసేన పార్టీ సీనియర్ నాయకులు చెరుకూరి సుబ్బు సంతాప సభ సాయంత్రం 6 గంటలకు స్థానిక నెల్లూరు జిల్లా జర్నలిస్ట్ భవన్ నందు జరుగునని తెలిపారు. పదవ తేదీ పదో తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా 11వ తేదీ ప్రభుత్వ హాస్పిటల్ నందు గర్భిణీ స్త్రీలకు బ్రెడ్లు పండ్లు పంపిణీ కార్యక్రమం,, 12వ తేదీ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సారధ్యంలో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2:00 వరకు పవర్ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మార్చి 14న జరగబోవు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జనసైనికులు, వీర మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.పై కార్యక్రమంలో పోతురాజు టోనీ బాబు, రామ్ కె, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

### వేసవిలో ఆసుపత్రికి వచ్చే రోగులకు

## తక్షణ చికిత్స అందించండి

: ఎంపీపీ దాసరి సునీత

**బుక్కరాయసముద్రం మార్చి 06 సూర్య న్యూస్** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు గురువారం ఆసుపత్రి సలహా మండల అభివృద్ధి కమిటీ సమావేశం



మండల అధ్యక్షులు దాసరి సునీత అధ్యక్షుతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగినటువంటి పనులు వివరాలు గత సమావేశంలో ఏవైతే నిర్ణయాలు తీసుకున్నారు వాటి పురోగతి గురించి చర్చించారు అలాగే ప్రస్తుతం వేసవికాలంలో ఆసుపత్రికి వచ్చే రోగులకు వడదెబ్బ వలన వచ్చే లక్షణాలను వాటి నివారణ చర్యలు గురించి సిబ్బందితో చర్చించారు వడదెబ్బ బాధితులకు తక్షణ చికిత్స అందించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఖర్చుపెట్టిన వివరాలను తెలుసుకున్నారు ఆసుపత్రి ఆవరణలో పరిశుభ్రత గురించి పేర్కొన్నారు ఎక్కడ ఆవరణలో పిచ్చి మొక్కలు పందులు బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి తెహరున్నీసా, ఆయుష్ వైద్యాధికారి రాజశేఖర్, ఎంపీడీవో ఆఫీస్ పరిపాలన అధికారి పి హనుమంత రెడ్డి , అభివృద్ధి కమిటీ మెంబర్లు మానేరు కొండమ్మ పరమేశ , కల్పన, పబ్లిక్ హెల్త్ నర్స్ చెన్నమ్మ, సీనియర్ అసిస్టెంట్ సునీత, పబ్లిక్ హెల్త్ నర్స్ టీచింగ్ నాగలక్ష్మి, ఆరోగ్య కేంద్ర సిబ్బంది ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు , ఫార్మసిస్ట్ భాష , ధనుంజయ,తదితరులు పాల్గొన్నారు.

## బేరన్ కు నిప్పంటుకొని, 5 లక్షల రూపాయలు నష్టం


**గోపాలపురం మార్చి 06 సూర్య న్యూస్:** మండలంలోని వాదాలగుంట గ్రామంలో వర్జినియ పొగాకు బ్యారన్ లో నిప్పంటుకొని సుమారు 5 లక్షల రూపాయలు నష్టం



వాటిల్లుతుందని అగ్నిమాపక అధికారి అబ్రహం తెలిపారు. గురువారం వాదలగుంట గ్రామంలో గెడా కుమారికి చెందిన వర్జినియ పొగాకు బ్యారన్ దగ్ధమైనట్లు తెలిపారు. స్థానిక రైతులు బేరన్ కు నిప్పు అంటుకోవడంతో జంగారెడ్డి గూడెం అగ్నిమాపక కేంద్రానికి ఫోన్ చేయడంతో హుటాహుటిన జంగారెడ్డిగూడెం అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు.ఈ సంఘటనలో సుమారు ఐదు లక్షల ఆస్తి నష్టం ఉంటుందని అగ్నిమాపక అధికారి అబ్రహం తెలిపారు. గోపాలపురం నియోజకవర్గంలో ప్రధాన వాణిజ్య వర్జినియ పొగాకు పంట కావడంతో సుమారు 200 హెక్టార్లు వర్జినయ పంట పండిస్తున్నారు .ప్రతి సంవత్సరం, పోగాకు బేరన్లు, నిప్పుకొని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. అంతేకాకుండా గడ్డివాములు, వరికుప్పలు కొన్ని నిప్పంటుకొని తీవ్రంగా నష్టపోతున్నామని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకసార్లు వినతి పత్రాలు అందించామని, అవి బుట్ట దాకలవుతున్నాయి తప్ప అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడానికి నాయకులు ఎవరూ కూడా పట్టించుకోకపోవడం బాధాకరమని రైతులు విచారం వ్యక్తం చేస్తున్నారు.అగ్నిమాపక కేంద్రాలు కొవ్వూరు, జంగారెడ్డిగూడెంలలో సుమారు 40 కిలోమీటర్ల దూరం ఉండడం అక్కడి నుండి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకునేటప్పటికీ అంతా బూడిద మిగులుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి సంవత్సరము మండలంలో ఎక్కడో ఒక చోట బేరన్లకు ని పట్టుకుని దగ్ధమవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని, గగ్గోలు పెడుతున్నారు.20 సంవత్సరాలుగా రైతులు గోపాలపురంలో, దేవరపల్లి మండలంలో గాని, అగ్నిమాపక కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేలకు, మంత్రులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడంలేదని, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు స్పందించి రైతుల రైతుల పరిస్థితిని దృష్టిలో ఉంచుకొనిఅగ్నిమాపక కేంద్రం గోపాలపురం నియోజకవర్గ ఏర్పాటు చేయాలి! అని మండల ప్రజలు కోరుతున్నారు.

### పోలసాని వివాహ వేడుకలో పాల్గొన్న ముక్క సాయివిశాల్ రెడ్డి

**రైల్వే కోడూరు మార్చి06 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారిపల్లె మండలం టిడిపి నాయకులు పోలసాని కిరణ్ సోదరుడు శివకుమార్ వాహ వేడుకలు రైల్వే కోడూరు



తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ అర్బన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి తనయుడు సాయి విశాల్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో చింతలగుంట సర్పంచ్ నరసింహా, నాన్న బాల నాగార్జున, అమృతాల వెంకటేష్, వెంకటరమణ మా భాష పాల్గొన్నారు.

# ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించండి

### : జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల మార్చి 06 సూర్య న్యూస్**







మహిళల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి వ్యాపార రంగంలో స్థిరపడితే మరి కొంతమంది మహిళలకు ఉపాధినిచ్చే అవకాశాలుంటాయని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. గురువారం నంద్యాల పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన చిరు వ్యాపారుల ప్రదర్శన, విక్రయ కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లాలో వారం రోజుల పాటు నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో భాగంగా మొట్టమొదటి రోజు నుండి ర్యాలీలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించుకొని ఆడబిడ్డ పుట్టిన వెంటనే ఒక మొక్క నాటడం లాంటి కార్యక్రమాలు కూడా చేపట్టామన్నారు. మహిళల్లో ఉన్న తపన, శక్తితో పాటు నైపుణ్యం తోడైతే పారిశ్రామికంగా ముందుకు వచ్చే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న సొసైటీలో మహిళలు వారికి ఉన్న భాదాలను అధిగమించి విజయాలు సాధించిన వారున్నారన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలను స్వశక్తితో పైకి రావడానికి చేయూతను ఇవ్వాలన్నారు. పట్టణంలోని మహిళా పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. తద్వారా మరి కొంతమంది మహిళలకు ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. మహిళా చిరు పారిశ్రామిక వేత్తలు ఎంతో నాణ్యతతో ఉత్పత్తులను తయారు చేసి చక్కటి మార్కెటింగ్ సౌకర్యం కల్పించి చేపట్టిన వృత్తిని లాభదాయకంగా మార్చుకొని మరి కొంత మందికి ఉపాధి కల్పించడం చాలా సంతోషకరమన్నారు. ఇదే తరహాలో మరింత మందికి స్ఫూర్తినిచ్చి చేయూతనందిస్తే రానున్న మహిళా దినోత్సవం నాటికి ఇంకా పెద్ద ఎత్తున మహిళలు పారిశ్రామిక వేత్తలుగా మారే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి లీలావతి, పరిశ్రమల శాఖ జిఎం జవహర్ బాబు, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి మెప్మా పిడి నాగ శివలీల తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మామిలమ్మ తల్లి అమ్మవారి

## నూతన ఆలయ ప్రతిష్ఠ



**చక్రాయపేట మార్చి 03సూర్య న్యూస్** : మండల పరిధిలోని చిలేకంపల్లి గ్రామంలోని నారపురెడ్డి గారిపల్లిలో మామిలమ్మ తల్లి అమ్మవారి మరియు ధ్వజస్తంభ నూతన ఆలయ ప్రతిష్ఠ ప్రారంభోత్సవంకి ముఖ్యఅతిథిగా పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి ఆశీస్సులు అందరి పైన ఉండాలి అన్నారు, అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లోమడ భాస్కర్ రెడ్డి బీసీ నాయకులు క్రిష్ణగిరి రమేష్, మరి కొంతమంది టీడీపీ నేతలు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### మహిళలు క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొనాలి:డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ

**కర్నూలు మార్చి06 సూర్య న్యూస్** సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాల్లో రాణించాలని డిఆర్ఓ సి వెంకటనారాయణమ్మ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా





దినోత్సవం పురస్కరించకుని కలెక్టరేట్ సునయన ఆడిటోరియం మైదానం లో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళా క్రీడలను జిల్లా రెవెన్యూ అధికారిసి. వెంకటనారాయణమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ సమాజంలోని మహిళలందరూ అన్ని రంగాలలో రాణించాలని ఇప్పటికే మహిళలు ఉత్సాహంగా అన్ని రంగాలలో పనులు చేస్తూ వారి ప్రతిభను చూపుతున్నారన్నారు. మహిళలు మానసిక ఉల్లాసానికి ఉత్సాహానికి క్రీడల్లో పాల్గొని వారి ప్రతిభను కనపరచాలన్నారు. శనివారం ఘనంగా నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పునస్కరించుకొని కలెక్టర్ ఆవరణంలోని సునయన వెనుక భాగమున ఉన్న మైదానంలో "మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ మరియు ఏపీ జెఎసి వారు సంయుక్తంగా నిర్వహిస్తున్న క్రీడలలో కలెక్టరేట్ లోని వివిధ శాఖలలో విధులు నిర్వహించే దాదాపు 150 మంది మహిళలు టెన్నికాయిట్, మ్యూజికల్ చైర్, లెమన్ స్పూన్, షటిల్, త్రో బాల్, టగ్ ఆఫ్ ఫర్, షాట్ పుట్, షటిల్ తదితర క్రీడల్లో పాల్గొన్నారు ఈ క్రీడల్లో గెలుపొందిన వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున బహుమతులు ఇవ్వడం జరుగుతుందని డిఆర్ఓ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సర్వజన ప్రభుత్వ వైద్యశాల ఏవో సింధు సుబ్రహ్మణ్యం,"మానవతా" స్వచ్ఛంద సేవా సంస్థ కన్వీనర్ యాని ప్రతాప్, ప్రెసిడెంట్ దీప, ఏపీ జెఎసి అమరావతి ఉమెన్ వింగ్ చైర్ పర్సన్ శ్రీమతి సహారాబాను, జనరల్ సెక్రెటరీ శ్రీమతి సి పద్మావతి, ఉమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సరస్వతి,కలెక్టరేట్ లోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

### ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా

## అన్ని రకాల చర్యలు చేపట్టాం

జిల్లాలో 69 సెంటర్లలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ:జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

**కర్నూలు మార్చి 06 సూర్య న్యూస్ :** ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా అన్ని రకాల చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





తెలియజేశారు.గురువారం ఉదయం స్థానిక ఉస్మానియా కళాశాల లో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షల కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 1వ తేది శనివారం నుండి ప్రారంభమైన ఇంటర్ పరీక్షల కోసం 69 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరం ఇంటర్ పరీక్షల్లో 45,325 (మొదటి సంవత్సరం 23,098, రెండవ సంవత్సరం 22,227) మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారన్నారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్, లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు .. అదే విధంగా పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

### ప్రమాదవశాత్తు గాయపడిన కార్మికుడుకి

## పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్

**హిందూపురం మార్చి 06సూర్య న్యూస్ :** పట్టణానికి తాగునీరు అందిస్తున్న గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద సాంకేతిక సమస్య ను పరిష్కరించడానికి చేస్తున్న పనుల్లో ఒప్పందపు



కార్మికుడిగా పనిచేస్తున్న అశోక్ గురువారం గాయపడినారు. అతన్ని ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు అనంతరం ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న అశోక్ ను గురువారం మున్సిపల్ చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్ కమిషనర్ సంగం శ్రీనివాసులు మున్సిపల్ కౌన్సిలర్లు సతీష్ కుమార్ కోరుముట్ల నాగేంద్ర వెళ్లి పరామర్శించారు బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడినారు. అశోక్ కు మెరుగైన చికిత్సను అందిస్తామని అతని పూర్తిగా కోలుకొనే వరకున అన్ని విధాల అండగా ఉంటామని పేర్కొన్నారు తక్షణ సహాయం కింద పదివేల రూపాయలను అందించారు ఈ సందర్భంగా చైర్పర్సన్ డిఈ రమేష్ కుమార్ మాట్లాడుతూ గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద ఒప్పందపు కార్మికులుగా పనిచేస్తున్న వారందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని అక్కడ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అలాగే గాయ పడినతని కి శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ సహకారాలతో ఉద్యోగ భద్రతకు కృషి చేస్తామని పేర్కొన్నారు.


# జిల్లాలోని వ్యవసాయ పాడి మత్స్య సహకార సంఘాలను ప్రతిష్టపరచండి

### సభ్యులకు మరింత మెరుగైన సేవలందించాలి: జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్

**నెల్లూరు మార్చి06 సూర్య న్యూస్** జిల్లాలోని వ్యవసాయ పాడి మత్స్య సహకార సంఘాలను ప్రతిష్టపరచండి సభ్యులకు మరింత మెరుగైన సేవలం దించాలి అని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ కోరారు. గురువారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా సహకార అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. సహకార రంగం ద్వారా ఇప్పటివరకు సాధించిన అభివృద్ధిని జిల్లా సహకార శాఖ అధికారి గురప్ప వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విజన్ డాక్యుమెంట్లో సూచించిన విధంగా 'సహకారం ద్వారా సమృద్ధి' స్ఫూర్తిగా సహకార సంఘాలను బలోపేతం చేయాలన్నారు. కంప్యూటరీకరించిన వ్యవసాయ సహకార పరపతి సంఘాల్లో మాన్యువల్ విధానం లో లావాదేవీలు నిర్వహించరాదని కేవలం ఆన్లైన్ ద్వారా మాత్రమే నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పిఏసిఎస్







సంఘాలు కవర్ చేయని గ్రామపంచాయతీల్లో నూతనంగా బహుళ ప్రయోజన పిఏసిఎస్ సంఘాలు, పాడి, మత్స్య సహకార సంఘాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే అర్హత కలిగిన అన్ని పిఏసిఎస్ లలో పెట్రోల్ బంకులు ఎల్పిజి గ్యాస్ కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా జిల్లా లోని ఏరియా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రధానమంత్రి జన ఔషధీ కేంద్రాల ఏర్పాటు కు చర్యలు తీసుకోవాలన్నారు.సహకార సంస్థలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో ఎలా సహాయపడతాయో తెలియజేసే విధంగా రూపొందించిన అంతర్జాతీయ సహకార సంవత్సరము 2025 కరపత్రాన్ని జిల్లా కలెక్టర్ ఇతర అధికారులతో కలసి ఆవిష్కరించారు.ఈ సమావేశంలో డిసిసి బ్యాంకు సీఈవో శ్రీనివాసరావు,నాబార్డ్ డీడీఎం డాక్టర్ బాబు,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవాణి, జిల్లా మత్స్య శాఖ అధికారి నాగేశ్వరరావు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఈనెల 8వ తేదీన ఆదోనిలో...

## ఘనంగా మహిళా దినోత్సవం

**- వైకాపా మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్**

**మహిళా దినోత్సవ కార్యక్రమానికి తరలిరండని పిలుపు**

**కర్నూలు బ్యూరో మార్చి 06 సూర్య న్యూస్:** ఈనెల 8వ తేదీన ఆదోని కేంద్రంగా స్థానిక బీరప్ప దేవాలయం నందు మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వైకాపా




మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వరద కళ్యాణి ఆదేశాల మేరకు ఈనెల 8వ తేదీన ఆదోని పట్టణంలోని బీరప్ప దేవాలయం నందు మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈ మహిళా దినోత్సవానికి ఆదోని డివిజన్లోని వివిధ నియోజకవర్గాల మహిళా నాయకులు కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ సమావేశంలో గత వైకాపా ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళల అభ్యున్నతి కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా తమ మేనిఫెస్టోలలో నవరత్నాల పేరుతో మహిళ అభ్యున్నతికి కృషి చేశారని, అలాగే మహిళా సాధికారత కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మహిళా అభ్యున్నతిని గుర్తించలేదని ఇంతవరకు వారికి ఎలాంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టకుండా మహిళా సాధికారతకు తూట్లు పొడుస్తోందని మండిపడ్డారు. కావున మహిళలు ఐక్యంగా ఉండి మహిళా సాధికారత కోసం పోరాడాలని ఇందుకు ఈనెల 8వ తేదీ ఆదోని వేదిక కాబోతున్నదని అందుకే ప్రతి ఒక్కరూ ఈ మహిళా దినోత్సవం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అంతేకాకుండా ఈ మహిళ దినోత్సవం రోజున ఈ వేదికలోనే మహిళా ఆరోగ్య శిబిరం కూడా ఏర్పాటు చేయటం జరుగుతోందని, ఇందులో మహిళలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వారికి కావలసిన మందులను సైతం ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని కావున ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అలాగే మహిళా దినోత్సవాన్ని కూడా జయప్రదం చేసే విధంగా ప్రతి ఒక్కరూ ఈ నెల 8న ఆదోని స్థానిక బీరప్ప దేవాలయానికి వచ్చి తప్పక హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

### యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## అన్నదాన కార్యక్రమం

**ధర్మవరం మార్చి 06 సూర్య న్యూస్** ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిషన్ అయిన వారికి మరియు



అటెండర్ లకు ప్రతి గురువారం దాదాపు 300 మందికి అన్నదానం చేయడం జరుగుతున్నది ఇందులో భాగంగా రైల్వే రిటైర్మెంట్ ఎంప్లాయ్ బి పుల్లయ్య. గత రెండు సంవత్సరాలుగా ప్రతి మొదటి గురువారం ఉచిత అన్న ప్రసాద వితరణ కు ఆర్థిక సేవ మరియు భౌతిక సేవలు కూడా అందిస్తున్నారు. వీరు కుటుంబ సభ్యులకు కూడా అన్నదాన సేవ చేయడానికి వస్తు ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారు వీరు చేసిన సేవకు ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు శీలా, నాగేంద్ర ఫాస్ట్ ప్రెసిడెంట్ వైకే శ్రీనివాసులు సత్రశాల మల్లికార్జున. కేతా. లోకేష్ కౌన్సిలర్. మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊరంతా ఒకేసారి దోమల మందు పిచికారి

**పెదపూడి మార్చి 06 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం పెదపూడి గ్రామంలో పెదపూడి గ్రామపంచాయతీ గురువారం గ్రామ పెద్దలు



పుట్ట గంగాధర్ చౌదరి ఆరుమిల్లి అమ్మన్న చౌదరి సూచనపై నేడు గ్రామమంతా ఒకేసారి ప్రత్యేక ఫార్ములాతో కూడిన దోమల మందు పిచికారి చేయించుటకు పంచాయతీ కార్యదర్శి ఉషారాణి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ మరియు సచివాలయ సిబ్బంది అన్ని డిపార్ట్మెంట్ల వారు కలిసి ప్రత్యేక ఎనిమిది పారిశుధ్య పిచికారి టీములను ఏర్పాటు చేసి ఒక్కొక్క టీం కి సచివాలయ సిబ్బంది ,ఏఎన్ఎంలు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు,డిజిటల్ అసిస్టెంట్లు,అగ్రికల్చరల్,అసిస్టెంట్లు కూడా ఎనిమిది టీంలుగా ఏర్పడ్డారు పంచాయతీలు విస్తరణ అధికారి ఎం ఎస్ ఎన్ రెడ్డి పర్యవేక్షణలో దోమల నిర్మూలన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెదపూడి గ్రామంలో ఒకేసారి మొత్తం గ్రామమంతా ప్రత్యేక పార్ములా దోమల మందు పిచికారి చేయించారు ఇందువల్ల ఏదైనా ఒక ప్రాంతంలో దోమల మందు చల్లించకపోతే అక్కడ నుండే దోమల ఉత్పత్తి జరిగి గ్రామం అంతా విస్తరించవచ్చని అందుకే ఒకేసారి ఇన్ని టీములతో గ్రామమంతా మలాదియాన్ నువాన్ ఎబ్ ట్ డీజిల్ ఫినాయిల్ కలిపిన మిశ్రమంతో దోమలను నిర్మూలించడం జరుగుతుందని ప్రతి గ్రామంలో కూడా ఇదే విధంగా దోమలను నివారించుటకు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రస్తుతం 11 గ్రామాల వరకు పూర్తయినవని ఈవోపీఆర్డి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన ఉద్యోగ బృందానికి పెదపూడి పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ లో కాంట్రాక్టర్ల (దే) హవా..!

**ఇందుకు గల కారణం అధికారుల నిర్లక్ష్యమే..!**

**ప్లాంట్లో పనిచేయని వారికి గేట్ పాసులు..!**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 06 సూర్య న్యూస్** ఇబ్రహీం పట్టణంలో డాక్టర్ ఎన్ టి పి ఎస్ లో కాంట్రాక్టర్ల దే. హవా టెండర్ (పిఓ) లో ఉన్న వెహికల్ నెంబర్ ఒకటి అయితే ప్లాంట్లో



తిరిగే వెహికల్ నెంబర్ మరోకటి. 24 గంటల వెహికల్ కు ముగ్గురు డ్రైవర్లను పెట్టాలని అధికారులు చెప్పి మూడు గేట్ పాసులు ఇస్తున్న. అధికారుల మాట పెడచెవిన పెట్టి డ్రైవర్ల నడ్డి విరిచి ఇద్దరు డ్రైవర్లతో పని చేయించుకుంటున్న వైనం రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా పదివేలకు పని చేయించుకుంటున్న కాంట్రాక్టర్లు,పర్సనల్ ట్రిప్పులతో డ్రైవర్లను బానిసలుగా మారుస్తున్న అధికారులు సంవత్సరం మొత్తం పనిచేస్తే బోనస్లు వస్తాయి అన్న ఆశతో పనిచేస్తున్న డ్రైవర్లు? అయినా కూడా పూర్తిగా ఒక సంవత్సరం కూడా పనిచేయనీయ కుండా వంకలు పెట్టి మాన్పించి బోనస్ లు ఎగ్గొడుతున్న కాంట్రాక్టర్లు డ్రైవర్లకు ఇచ్చామని ఓచర్ల మీద దొంగ సంతకాలు పెట్టి బిల్లులు వేయించుకుంటూ డ్రైవర్ల పొట్ట కొడుతున్న కాంట్రాక్టర్లు లేబర్ యాక్ట్ ప్రకారం సంవత్సరానికి గాని డ్యూటీ బట్టలు. బూట్లు ఇవ్వవలసి ఉండగా ఇవ్వకుండా ఇచ్చామని అధికారులను. మభ్యపెడుతున్నారు.

# బనకచర్ల ప్రాజెక్ట్ పై చంద్రబాబు పునరాలోచన చేయాలి

**మేధావులు మౌనం వీడాలి..ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను కాపాడుకోవాలి**

**పోలవరం ప్రాజెక్ట్ నేటికి కేంద్రం నత్త నడక నడిపిస్తుంది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు:రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ మేడా శ్రీనివాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 06సూర్య న్యూస్:** విభజన హామీలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్ కు రావలసిన అనేక విషయాలను ప్రక్కన పెట్టి చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్ట్ పై దృష్టి సారించటం చారిత్రిక తప్పిదం అవుతుంది . ముందుగా బనకచర్ల ప్రాజెక్ట్ ఎంత మేరకు రాష్ట్ర ప్రయోజనాలకు మేలు చేయగలదు అనే స్పష్టత చంద్రబాబు కూటమి సర్కార్ కు లేకపోయింది . సంపూర్ణ స్థాయిలో కేంద్రం నిధులతో పూర్తి చేయాల్సిన పోలవరం ప్రాజెక్ట్ ను నేటికి కేంద్రం నత్త నడక నడిపిస్తుంది అనటంలో ఏ మాత్రం సందేహం లేదు . ఉన్నపళంగా బనకచర్ల ప్రాజెక్ట్ ను కేంద్రం ఒత్తిడి మేరకు సుమారు 80 వేల కోట్లు వెచ్చించటం వెనుక మోడీ , అమిత్ షా ల రాజకీయ కుట్ర దాగి వుంది. ప్రస్తుతానికి చంద్రబాబు బనకచర్ల ప్రాజెక్ట్ పై చెప్పే దానిలో వంశధార, నాగావాళి, గోదావరి, కృష్ణా , పెన్నా నదులు అనుసంధానం అని చెపుతున్నప్పటికి మోడీ, షా , ల రాజకీయ కుట్రలో భాగంగా భవిష్యత్ లో కావేరి నదికి గోదావరి జలాలను అనుసంధానం చేస్తే గోదావరి నది నీటి ఏడ్డడికి కారణం కావొచ్చును . తమిళనాడు , కర్ణాటక రాష్ట్రాల్లో మోడీ , షా ల రాజకీయ కుట్రను అమలు చేసి రాజకీయ లబ్ది పొందటమే అంతిమంగా బనకచర్ల ప్రాజెక్ట్ లక్ష్యం అని ఆంధ్రులారా ఆలోచించండి . ముందుగా చంద్రబాబు పోలవరం ప్రాజెక్ట్ ఒరిజినల్ డి ఎ ఎమ్ ప్రకారం ఎత్తు 45.72 ప్రకారమే నిర్మాణ చర్యలు చేపట్టే విధంగా చంద్రబాబు కృషి చేయాలి . పోలవరం పునరావాసుల సమస్యలను యుద్ధ ప్రాతిప్రదికన పరిష్కరించాలి .ఆశాస్త్రియమైన బనకచర్ల ప్రాజెక్ట్ ప్రభావం ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ పై పడుతుంది . ప్రస్తుతానికి చంద్రబాబు చెబుతున్న నదుల అనుసంధానం ప్రకారం ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలకు నష్టం లేకపోయినప్పటికి భవిష్యత్ లో కావేరి నదికి అనుసంధానం జరిగితే మాత్రం ప్రప్రధానంగా గోదావరి నది ఏడారిగా మారినా ఆశ్చర్యం లేదు . గతంలో పోలవరం ప్రాజెక్ట్ మేరకు మిగులు జలాలు లేవని కేంద్ర జల సంఘం ఇచ్చిన నివేదికను చంద్రబాబు పరిశీలించక పోవటం బాధాకారం . గతంలో ఇచ్చంపల్లి నుండి కావేరి నదికి అనుసంధానం చేయండి అని కేసీఆర్ కోరినప్పటికి చత్తీశ్గడ్ సర్కార్ ప్రస్తుతానికి వారి వద్ద మిగులు జలాలు వున్నప్పటికి



భవిష్యత్ లో మా రాష్ట్రం నష్ట పోయే ప్రమాదం వుందని గమనించి ససేమిరా అన్న వాస్తవాన్ని చంద్రబాబు పరిశీలించాలి. అసలు చంద్రబాబు చెబుతున్న నదుల అనుసంధానికి సంబందించి ఒరిస్సా రాష్ట్ర ప్రభుత్వం యొక్క అనుమతి కూడా తప్పనిసరిగా అవసరం వుంది . ఆ రాష్ట్ర ప్రయోజనాలను పణంగా పెట్టి చంద్రబాబు , మోడీ మాస్టర్ ప్లాన్ కు ఒరిస్సా సర్కార్ సహకరిస్తుందా ! ఆల్ మెట్టి నది ఎత్తు పెంచటం కారణంగా కృష్ణా నదికి ఏ స్థాయిలో నష్టం జరిగిందో భవిష్యత్ లో బనకచర్ల నుండి కావేరికి అనుసంధానం చేస్తే గోదావరికి తీవ్ర మైన నష్టం కలుగుతుంది . ఇదే జరిగితే ముందు ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నీటి సమస్యలకు కేంద్ర బిందువుగా మారుతుందని ఆంధ్రులు గమనించాలని ఆయన పేర్కొన్నారు . పోలవరం లో మిగులు జలాలు లేవని శాస్త్రీయంగా పరంగా కేంద్ర జల సంఘం నివేదిక సమర్పించినప్పటికీ పోలవరం నుండి బనకచర్ల కు నీళ్లను ఎలా తరలిస్తారో మిలియన్ దాలర్ల ప్రశ్నగా వుంది. బనకచర్లను బూచిగా చూపిస్తు ఆంధ్ర రాష్ట్రానికి భవిష్యత్ ప్రమాదం పొంచివున్నదని, జరిగే ప్రమాదాన్ని మేధావులు గ్రహించి జరగబోయే కుట్ర ద్రోహన్ని ఆపాలి . బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణ ఆలోచనపై చంద్రబాబు పునరాలోచ చేయాలి . బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణంపై సాధ్యా సాధ్యాలను అంచనాలు జరపాలని , ప్రభుత్వం జల నిష్టాతుల కమిటీని నియమించాలని, చంద్రబాబు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించి అభిప్రాయ సేకరణ జరపాలని , బనకచర్ల ప్రాజెక్ట్ చేపడితే ముందు ముందు కావేరి జలల కోసం తమిళనాడు , కర్ణాటక రాష్ట్ర మనోభావాల జాబితాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేరినా ఆశ్చర్యం లేకపోదని అర్పిసి అధ్యక్షులు మేడా శ్రీనివాస్ ఆందోళన వ్యక్త పరిచారు.

### విద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ...

## పెంపొందించుకోవాలి: ఎస్ఐ జి.సురేందర్

**కొత్తపేట మార్చి 06సూర్య న్యూస్** ఈనెల 8 వతేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని ఎస్సై జి సురేందర్ పిలుపుమేరకు మహిళలకు ఆత్మరక్షణ కై అవగాహన



కార్యక్రమం స్థానిక భాష్యం స్కూల్ నందు జరిగినది. ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎస్సై జి సురేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సురేందర్ మాట్లాడుతూవిద్యార్థి దశ నుండి ఆత్మరక్షణ పెంపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా మహిళలు మార్షల్ ఆర్ట్స్ వంటి వాటిలో శిక్షణ తీసుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని ఎస్సై సురేందర్ సూచించారు. విద్యార్థులకు సమాజంలో తీసుకోవలసిన జాగ్రత్తలను మెలకువలను తెలియజేశారు. ఈ సందర్భంగా భాష్యం స్కూల్ లో మార్షల్ హార్స్ లో శిక్షణ పొందుతున్న విద్యార్థులు వారి ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ప్రిన్సిపాల్ యం. లోకేశ్వరరావు. చాంప్స్ ప్రిన్సిపాల్ ఎన్. రమాజ్యోతి కోచ్ జి. సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

### అనాధ వృద్ధ మహిళలకు, వికలాంగులకు

## నిత్యావసర సరుకుల పంపిణీ

**హొళగుంద మార్చి 06 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని అనాధ వృధా మహిళలకు వికలాంగులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు ఆదోని స్వామి వివేకానంద ట్రస్ట్





మరియు హొళగుంద భారత్ యూత్ అసోసి యేషన్ సభ్యులు తెలి పారు. ఈ సందర్భంగా సభ్యులు రవికాంత్, గాళెప్ప తదితరులు మాట్లాడుతూ మండ లంలోని సుమారు పది మంది దాకా అనాధ వృద్ధ మహిళలకు వికలాంగులకు తమ వంతుగా సాయం అందించడం కోసం గత 38 నెలలుగా నిరాటంకంగా నిరంతరాయంగా వారికి నిత్యవసర సరుకులను పంపిణీ చేసి వారికి చేదోడు వాదోడుగా సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంస్థ నిర్వాహకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థి దశ నుండే...

## ఆరోగ్య సూత్రాలు పాటించాలి

**పరిసరాల పరిశుభ్రత తో అనారోగ్య సమస్యలకు చెక్**

**ఎన్టీఆర్ బ్యూరో మార్చి 06 సూర్య న్యూస్** మైలవరం విద్యార్థి దశ నుండే ఆరోగ్యం పట్ల విద్యార్థులు అవగాహనా కలిగి ఉండాలని కేతనకొండ ఫ్లోరెన్స్ నైటెంగిల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్




ప్రిన్సిపాల్ నలిగల ఉషారాణి అన్నారు. కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొత్త గేటు ఏపీ మోడల్ ప్రైమరీ స్కూల్ లో గురువారం ఫ్లోరెన్స్ నైటింగేల్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ కేతనకొండ ఆధ్వర్యం లో విద్యార్థులకు స్కూల్ హెల్త్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా పాఠశాల విద్యార్థులకు మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత ఆరోగ్య సమతుల్యత, ఆహారపు అలవాట్లు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం,పాఠశాలప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ, మెడికల్ ఆఫీసర్ విజయ్ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి నీరు అందేలా చూడండి

**మండల ప్రత్యేక అధికారి శ్యామలమ్మ**

**సి. బెళగల్ మార్చి 06 సూర్య న్యూస్** మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలాభివృద్ధి అధికారి రాణెమ్మ ఆధ్వర్యంలో సర్పంచులకు, ఇంజినీరింగ్





అసిస్టంట్లకు,పంచాయతీ కార్యదర్శులకు గ్రామాలలో వేసవి కాలం సందర్భంగా నీటి సరఫరాపై అవగాహన కార్యక్రమము మండల ప్రత్యేక అధికారి శ్యామలమ్మ నిర్వహించారు. ప్రత్యేక అధికారి మాట్లాడుతూ మండలంలోని ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి,ప్రతి కోళాయికి నీరు అందేలా చూడాలని,వేసవి కాలంలో నీటి కొరత రాకుండా చూడాలని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు సూచించారు. నీటి సరఫరా చేసే సమయంలో మోటర్ కాలిపోవడం నీటి సరఫరా ఆగిపోవడం మొదలగునవి రాకుండా చూసుకోవాలని ఒకవేళ మోటార్లో కాలిపోతే వెంటనే వాటిని రిపేర్ చేసి నీటి సమస్య రాకుండా చూసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాణెమ్మా , మండల విస్తరణ అధికారి ఈశ్వరయ్య స్వామి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ గోనే నాయక్, మండలంలోని సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ, రైల్వే అధికారుల సమావేశం

**1, 2ప్లాట్ ఫామ్స్ మరమత్తులు సత్వరం సమస్యలు పరిష్కరించాలి ..రైల్వే అభివృద్ధి కమిటీలో వినతి**

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 06సూర్య న్యూస్** రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ, రైల్వే అధికారుల సమావేశం 1, 2ప్లాట్ ఫామ్స్ మరమత్తులు సత్వరం పూర్తవడంతో పాటు స్టేషన్లో ఉన్న ప్రజాసమస్యలపై సమీక్ష చేసి, వాటి పరిష్కార మార్గాలను తెలుసుకున్నారు. ఎడ్వైజరీ బోర్డ్ మెంబర్స్ పివి. సబ్రహ్మణ్యం, యానాపు ఏసు ,యం కృష్ణమాచార్యులు తంగెళ్ళ శ్రీనివాస్, పి సురేంద్ర, కారుమూరి సురేష్, కాలకూరు శ్రీనివాస్, చింతపల్లి సతీష్, బండి సత్య ప్రసాద్ స్టేషన్ మాష్టారు యస్ ఎన్ రంగరాజన్, సిటిఐ చంద్రమౌళీ, కళ్యాణ్ కుమార్ ఆర్పి ఎఫ్ యస్ ఐ లక్ష్మీ, తదితర అధికారులు పాల్గొన్నారు శానిటేషన్ సిబ్బంది పునర్నియామ కానికి సత్వరం స్పందించాలని అధికారులనుకోరారు. ముఖ్యంగా స్టేషన్ ఆవరణలో కుక్కల బెడద పై మున్సిఫల్ అధికారులతో చర్చించాల్సి ఉందన్నారు. దీనికి రైల్వే, మున్సిపాలిటీ వారు





ఉమ్మడిగా స్పందించాలన్నారు. స్టేషన్ పరిధిలో ప్రయాణీకుల సౌకర్యార్థం ప్రీపెయిడ్ మనబాత్రూంల ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. పార్కింగ్ వాహనాలు ఎండకు, వానకు గురై పాడైపోతు న్నాయి. ఇందుకు సరైన రక్షణ ఏర్పాటుచేయాలని కోరారు. ఈ వినతులపై అధికారులు సానుకూలంగా స్పందించారు.

సూర్య

శుక్రవారం 07 మార్చి, 2025

### పత్తికొండ బార్అసోసియేషన్ ఎన్నికల

# నోటిఫికేషన్ విడుదల

**ఈ నెల 20 నుంచి నామినేషన్లు, 27 న పోలింగ్**

**ఎన్నికల అధికారి ఆవుల మైరాముడు**

**పత్తికొండ మార్చి 06సూర్య న్యూస్** బార్ అసోసియేషన్ ఎన్నికలకు 2025-26 సంవత్సరానికి సంబంధించి పత్తికొండ బార్ అసోసియేషన్ న్యాయవాదుల సంఘం



నూతన కార్యవర్గాన్ని ఎన్నుకునేందుకు గురువారం ఎన్నికల అధికారి ఆవుల మైరాముడు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేశారు. స్థానిక బార్ అసోసియేషన్ కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, లైబ్రేరియన్ మరియు సహాయ కార్యదర్శి, మహిళా ప్రతినిధి పోస్టులకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 20, 21 తేదీలలో రెండు రోజుల పాటు నామినేషన్లు స్వీకరిస్తామన్నారు. 22వ తేది నామినేషన్ల పరిశీలన, 23వ తేది నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. 27వ తేది ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్, అనంతరం కౌంటింగ్ నిర్వహించి, ఫలితాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు

### బిసి వెల్ఫేర్ డైరెక్టర్ మల్లికార్జున కు పలు సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన

## ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు ఇడపబత్తిని ప్రసాద్

**ధర్మవరం మార్చి 06 సూర్య న్యూస్** జిల్లాలోని బీసీ వెల్ఫేర్ డిడి చేసినటువంటి అవినీతి అక్రమాలపై గత కొద్ది రోజుల నుండి అనేక దినపత్రికలలో కథనాలు వస్తున్న ప్పటికీ శ్రీ



సత్య సాయి జిల్లాలో ఉన్నటువంటి జిల్లా కలెక్టర్. అదేవిధంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఎంక్వైరీ అధికారి శ్రీధర్ రెడ్డి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని ఈ రోజున విజయవాడలోని బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ మల్లికార్జున.ఎన్ ఎస్ యు ఐ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షులు ప్రసాద్ కలవడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అవినీతి అక్రమాలు పాల్పడిన నుండి బీసీ వెల్ఫేర్ డిడి తక్షణమే విధుల నుంచి తొలగించాలని డిమాండ్ చేయడం జరిగింది డైరెక్టర్ మల్లికార్జున. డిమాండ్ చేయడం జరిగింది అనంతరం వారు వినతిపత్రం అందజేయడం జరిగింది సానుకూలంగా స్పందించి డైరెక్టర్. రెండు మూడు రోజులలో ఎంక్వైరీ రిపోర్ట్ ను అందజేస్తామన అవనీతి అక్రమాలు పాలపడినటువంటి డిడి. మీద శాఖపరమైన పైన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగింది లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతాం అని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి, నీటి పన్నులు సకాలంలో చెల్లించండి

**- హెబ్బటం సర్పంచ్ బి కృష్ణవేణి**

**హొలగుంద మార్చి 06 సూర్య న్యూస్:** మండలంలోని హెబ్బటం గ్రామ ప్రజలు ఇంటి నీటి పనులను సకాలంలో చెల్లించి పంచాయతీకి సహకరించాలని గురువారం సర్పంచ్





బి కృష్ణవేణి, ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ గౌడ్ లు అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎస్ డబ్ల్యు పిసి లో భాగంగా స్థానికంగా ఉన్న పలు కాలనీలలో పారిశుధ్య పనులను చేపట్టారు. ఇందులో భాగంగా ఆయా కాలనీలలో చెత్తాచెదారాన్ని డ్రైనేజీలను శుభ్రపరిచారు. అలాగే గ్రామస్తులు పడిపొడి చేతలను వేరువేరుగా తమ ఇంటి వద్దకు వచ్చే పారిశుద్ధ కార్మికులకు అందించి, కాలనీలలో చెత్తా చెదారం మురికి లేకుండా చూడాలని అన్నారు. అలాగే పంచాయతీ సిబ్బందికి ఇంటి పన్నులు నీటి పనులను చెల్లించాలని సూచించారు. అలాగే గ్రామస్తులు నీటిని పొదుపుగా వాడి రాబోయే వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అలాగే ప్రజలకు కుళాయిల ద్వారా అందించే తాగునీటి ట్యాంకు నందు బ్లీచింగ్ ను చల్లి నీటిని శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ కార్మికులు క్లాప్ మిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులు క్షయ వ్యాధి పట్ల

# అప్రమత్తంగా ఉండాలి

**టిబి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలుపు**

**విజయవాడ మార్చి 06 సూర్య న్యూస్** : క్షయ వ్యాధి పట్ల విద్యార్థులు ఎంతో అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట లోని షేక్ రాజాసాహెబ్ మినీ జనరల్ ఆసుపత్రి





ప్రాంగణంలోని టి బి విభాగం టి బి హెల్త్ విజిటర్ లలిత కుమారి పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ టి బి విభాగం అధికారుల ఆధ్వర్యంలో జరుగుతున్న టి బి నియంత్రణ మాసోత్సవాలు సందర్భంగా గురువారంఅవగాహన సదస్సు నిర్వహించారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 24 వరకూ ఈ క్షయ నియంత్రణ అవగాహన కార్యక్రమాలు నిరంతరం జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్తపేట లోని నగర పాలక సంస్థ అన్నపూర్ణ దేవి ఉన్నత పాఠశాల విద్యార్థులకు లలిత కుమారి విద్యార్థులకు క్షయ వ్యాధి నియంత్రణ జాగ్రత్తలు వివరించారు. అన్నపూర్ణదేవి పాఠశాలలో 8వ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. టి బి వ్యాది నియంత్రణ కోసం ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలోపాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు. అలాగేటి.బి హెల్త్ విజిటర్ లలిత కుమారి తో పాటుగా ట్రీట్మెంట్ సుపర్ వైజర్స్ ఫ్రాన్సిస్, జోసెఫ్ తంబి,తదితరులు పాల్గొన్నారు.

### పక్షవాతంతో బాధపడుతున్న కుటుంబానికి సాయం అందించిన

# తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామాంజి

**ధర్మవరం మార్చి 06 సూర్య న్యూస్** పట్టణం లో వైయస్సార్ కాలనీకి చెందిన పుల్లప్ప వీరి భార్య కళావతి కొడుకు వంశి లు చేనేత మగ్గం పై ఆధారపడి మగ్గం నేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు ఇంతలోనే ఆ కుటుంబంలో ముగ్గురికి పక్షవాతం రావడంతో ఆ నేతన్న కుటుంబం చిన్నాభిన్నమైంది పక్షవాతం రావడంతో మగ్గం పని చేయలేక ఇల్లు గడవక మనస్థాపం చెంది ఏమి చేయాలో దిక్కు తోచక కుటుంబానికి పెద్ద దిక్కు అయినటువంటి పుల్లప్ప ఆత్మహత్య చేసుకుని మరణించాడు భర్త మరణించడంతో భార్య కళావతి,



కొడుకు వంశి మా ఇంటి పెద్ద దిక్కున కోల్పోయాం ఏ పని చేయలేక తినడానికి ఇబ్బంది పడుతున్నాం మాకు సాయం చేయండి అని తారక్ చేయూత ట్రస్ట్ ప్రెసిడెంట్ అంకె రామంజి నీ సంప్రదించగా వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఒక నెలకు సరిపడేటట్లు నిత్యవసర సరుకులను వైయస్సార్ కాలనీలోని వారి ఇంటి దగ్గరికి వెళ్లి అందజేసిన తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులు అడిగిన వెంటనే ఆ కుటుంబానికి సాయం చేసిన తారక్ చేయూత ట్రస్ట్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## బిటిపిఎస్‌లో సీపీఆర్ విధానం పై అవగాహన

**మణుగూరు మార్చి 06 సూర్య న్యూస్:** భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ (బిటిపిఎస్)లోని భద్రతా వారోత్సవాల నేపథ్యంలో ఉద్యోగులకు సీపీఆర్ పై అవగాహన కార్యక్రమం గురువారం అసిస్టెంట్ కమాండెంట్ తిరుపతయ్య ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీటీపీఎస్ వైద్యులు మనోహర్, మణుగూరు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు నిఖిల్ లు బిటిటీపీఎస్ ఉద్యోగులు, కార్మికులకు సీపీఆర్ పై అవగాహన కల్పించారు. ముఖ్యంగా విధి నిర్వహణలో





ఉన్న సమయంలో హార్ట్ ఎటాక్ వంటివి సంభవించినప్పుడు కంగారు పడకుండా సీపీఆర్ ఏ విధంగా చేయాలి, తద్వారా ఎలాంటి ప్రయోజనాలు వుంటాయో వివరించారు. సీపీఆర్ విధానం పై ప్రాక్టికల్ చేయించి చూపించారు. కార్యక్రమంలో బీ టీ పీ ఎస్ ఉద్యోగులు కార్మికులు, భద్రతాధికారులు పాల్గొన్నారు.

### జగ్గయ్యపేట ప్రాంతం ఇండస్ట్రియల్

# కారిడార్ కావాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి దోనెపూడి శంకర్**

**జగ్గయ్యపేట మార్చి06 సూర్య న్యూస్** : జగ్గయ్యపేట ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ కారిడార్ గా అభివృద్ధి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి దోనే పూడి శంకర్ అన్నారు.పట్టణంలో కామ్రేడ్ పిల్లలమర్రి భవన్ సిపిఐ పార్టీ కార్యాలయంలో గురువారం ప్రెస్ మీట్ జరిగింది.ఈ ప్రెస్ మీట్




లో శంకర్ మాట్లాడారు. ఈ ప్రాంతంలో సున్నపురాయి, గ్రానెట్ మరియు కంకర నిక్షేపాలు ఉన్నాయి. రాంకో, కెసిపి, అల్ట్రా టెక్, హేమాద్రి సిమెంట్ కర్మాగారాలు ప్రభుత్వ అనుమతులతో సున్నపు రాయి త్రవ్వకాల చేపడుతున్నాయి. రామచంద్రుని పేట, అనుమంచిపల్లి గ్రామంలో గ్రానైట్,చిల్లకల్లు గ్రామంలో కంకర త్రవ్వకాల కోసం ప్రభుత్వ అనుమతులు తీసుకుంటున్నారు.ఈ కర్మాగారాలలో కాంట్రాక్టు కార్మికులను ఉపయోగించి శ్రమ దోపిడీ చేస్తున్నారని,వీరికి ఎటువంటి రక్షణ పరికరాలు,పియఫ్,ఇయస్ఐ ఎంతమందికి ఉన్నాయో ప్రభుత్వం దగ్గర లెక్కలున్నాయా అని శంకర్ ప్రశ్నించారు.రాంకో సిమెంట్ సున్నపురాయి అదనపు గనుల త్రవ్వకాల కోసం పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో వారి సొంత మనుషులే జిల్లా కలెక్టర్ సమక్షంలో మాట్లాడారన్నారు..రాంకో సిమెంట్ కర్మాగారం వారు పరిమితికి మించి సున్నపురాయి త్రవ్వకాలు చేపట్టడంతో పాలేరు వాగులోని జలాలు,చుట్టు ప్రక్కల భూగర్భ జలాలు సున్నపురాయి త్రవ్వకాలలో లోతైన గుంతలలో నీళ్ళు నిల్వ అవ్వడంతో చుట్టు పక్కల భూగర్భ జలాలు అంతరించి పోతున్నాయి. పర్యావరణాన్ని ప్రభుత్వం గాలికొదిలేసిందన్నారు.రాంకో సిమెంట్ మరియు ఇతర కర్మాగారాల వారు వారి చుట్టు పక్కల గ్రామాలలో ఆయా కర్మాగారాల పేరుతో పేద వారి కోసం కాలనీలను మరియు పట్టణంలో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ని ఏర్పాటు చేయాలని శంకర్ డిమాండ్ చేశారు.ఇప్పటికైన స్థానిక నాయకులు కర్మాగారలలో కాంట్రాక్టు ల మీద దృష్టి కన్న పర్యావరణ పరిరక్షణ పట్ల శ్రద్ధ పెడితే ప్రజల ఆరోగ్యాలు మెరుగు పడతాయన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బుట్టి రాయప్ప, జిల్లా చేతివృదారుల సంఘం అధ్యక్షులు తాడి పైడయ్య,జిల్లా నాయకులు కొట్టు రమణారావు,ఏఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు కరిసే మధు,నియోజకవర్గ కార్యదర్శి అంబోజి శివాజీ, ఎఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి పోతుపాక వెంకటేశ్వర్లు,నియోజకవర్గ సహయ కార్యదర్శి బాబురావు,పట్టణ సహాయ కార్యదర్శి మాశెట్టి రమేష్, షేక్ అసదుల్లా,భోగ్యం నాగులు,మెటికల శ్రీనివాసరావు,షేక్ జాని, మస్తాన్,వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

### ప్రతి పశువులకు గాలికుంటు

# టీకాలు వేయించండి

**పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్**

**సి.బెళగల్ మార్చి 06 సూర్య న్యూస్** జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకం ద్వారా సి బెలగల్లో మార్చి ఒకటో తారీకు నుంచి మార్చి 30 తారీఖు వరకు పశువులకు గాలికుంటు టీకాల కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల పశువైద్యాధికారి ప్రవీణ్ కుమార్ తెలియజేశారు. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండలంలో గల ప్రతి పశు పోషకులకు తెలియజేయడంతే ఏమనగా ప్రభుత్వం ద్వారా ప్రతి ఆరు నెలలు నిండిన ప్రతి పశువుకు గాలికుంటు టీకాలు





వేయిస్తున్నామని,సి.బెళగల్ మండలానికి గాలికుంటు టీకాలు 3250 మంచూరు అయ్యాయని తెలిపారు. వ్యాధి లక్షణాలు.. తీవ్రవైన జ్వరం, నోటి నుండి చొంగ కారణం, కొద్దిపాటి పనికి ఆయాస పడడం. మొదలగునవి వ్యాధి లక్షణాలని ఈ లక్షణాల ద్వారా పశువులలో పాల ఉత్పత్తి తగ్గడం, పనిచేసే సామర్థ్యం తగ్గడం,వ్యాధి ముదిరితే దూడలలో మరణం సంభవించడం మొదలగునవి ఈ వ్యాధి లక్షణాలని తెలియజేశారు కావున ప్రతి పశు పోషకులు తమ పశువులకు ఈ ఉచిత గాలికుంటు టీకాలు వేయించాలని ఈ టీకాల కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

### నంద్యాల ఎస్ డి పి ఐ ఆఫీసులో

# ఈడి సోదాలు

**నంద్యాల మార్చి 06సూర్య న్యూస్:** జిల్లా కేంద్రంలోని బాలాజీ కాంప్లెక్స్ నందు ఉన్న సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆఫీస్ పై గురువారం ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. రెండు రోజుల కిందట సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా జాతీయ



అధ్యక్షుడు ఎం.కె ఫైజీని ఈడీ అధికారులు అరెస్టు చేశారు. నల్లధనం కేసులో ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలోనే నంద్యాల లోని సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో తాజాగా దాడులు చేపట్టడం సంచలనంగా మారింది. దేశవ్యాప్తంగా సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ఆఫీసుల్లో ఈడి అధికారులు తనిఖీలు చేస్తున్నట్లు తెలిసింది. గత సంవత్సరంలో కూడా ఈ సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. పోలీసులకు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా కార్యకర్తలకు మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. నంద్యాల జిల్లా పోలీస్ అధికారులు బందోబస్తు నిర్వహించారు.

## మక్కా హైస్కూల్లో సాంస్కృతిక యానివర్స్ డే

**రైల్వే కోడూరు మార్చి0 6 సూర్య న్యూస్:** రైల్వే కోడూరు ఓబులవారిపల్లి మండలం మక్కా హై స్కూల్ నందు ఘనంగా యానివర్స్ డే సాంస్కృతిక దినోత్సవ వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా1వ తరగతి నుండి పదవ తరగతి వరకు పిల్లలు చేసిన సాంస్కృతిక కార్యకలాపాలు నృత్యాలు వీక్షకులను ఆకట్టుకున్నాయి ఎల్కేజీ విద్యార్థులు నిర్వహించిన నృత్యాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.ఈ






కార్యక్రమంలో మక్కా హై స్కూల్ కరస్పాండెంట్ పన్నీరు రాజశేఖర్ ఉపాధ్యాయులు శివ అధ్యాపకురాలు ఉమాదేవి ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

### పిఠాపురంలో 14న జరుగుతున్న జనసేన పార్టీ..

# ఆవిర్భావ సభను విజయవంతం చేయండి

**పత్తికొండ మార్చి 06సూర్య న్యూస్** పిఠాపురంలో 14 న జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభలో పత్తికొండ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పత్తికొండ నియోజకవర్గ సమన్వయకర్త రాజశేఖర్ ఆధ్వర్యంలో గురువారం పత్తికొండ జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై నియోజకవర్గ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా చింతా సురేష్ బాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అధికారంలోకి వచ్చాక జరుగుతున్న తొలి సభ కావటంతో జనసైనికులు, వీర మహిళలు రెట్టింపు ఉత్సాహంతో సభకు తరలి రావాలని పిలుపునిచ్చారు. పత్తికొండ నియోజక వర్గంలోని ఐదు మండలాల ముఖ్య నాయకులు సమావేశం పాల్గొన్నారు. జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు పిఠాపురం ఆవిర్భావ సభను జయప్రదం చేయాలని నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పత్తికొండ






నుంచి తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాల్మీకి/బోయ వెల్ఫేర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంజునాథ్, జనసేన పార్టీ జిల్లా నాయకులు PBV సుబ్బయ్య ,రాయలసీమ జోన్- 2 కార్యక్రమాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు శ్రీ బోయ గోవింద్ ,ఉమ్మడి కర్నూలు జిల్లా కార్యక్రమాల కార్య నిర్వాహణ కమిటీ సభ్యులు క్రాంతి కుమార్, శ్రీ బాబ్జి నాయకులు రామచంద్ర ఇస్మాయిల్ వడ్డే వీరేష్ సోమపల్లి అశోక్ నాగార్జున సుధాకర్ మరియు నియోజకవర్గ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## మంత్రి నారా లోకేష్ కృషి వల్లే ఏపీకి
# ఆర్సిలర్ మిట్టల్ ఉక్కు పరిశ్రమ..

రాష్ట్ర మంత్రి టి.జి భరత్

రూ.1,47,162 కోట్ల ఉక్కు పరిశ్రమ ఏర్పాటుతో లక్ష మందికి ఉద్యోగావకాశాలు

**కర్నూలు మార్చి 06సూర్య న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ



మంత్రి టి.జి భరత్ అన్నారు. అసెంబ్లీలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ కృషి వలనే రాష్ట్రంలోని అనకాపల్లి జిల్లా, నక్కపల్లి మండలంలో.. పేరుగాంచిన ఆర్సిలర్ మిట్టల్ & నిప్పాన్ స్టీల్ పరిశ్రమ రాబోతుందన్నారు. రూ.1,47,162 కోట్ల ప్రతిపాదిత పెట్టుబడితో (1వ దశలో రూ.61,780 కోట్లు, 2వ దశలో రూ.85,382 కోట్లు) ఈ పరిశ్రమ ఏర్పాటవుతుందని తెలిపారు. ఈ పరిశ్రమ ద్వారా లక్ష మందికి ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. 17.8 ఎంటిపిఏ సామర్థ్యంతో 2 దశలలో (మొదటి దశలో 7.3 ఎంటిపిఏ %ఁ% 2వ దశలో 10.5 ఎంటిపిఏ) ఏకీకృత ఉక్కు కర్మాగారాన్ని ఏర్పాటు చేస్తారన్నారు.అప్పట్లో ఒడిశాలో పరిశ్రమ పెట్టాలన్న ఆలోచన వారికి ఉండిందన్నారు. 2018లో దావోస్‌లో వరల్డ్ ఎకనామిక్ ఫోరంలో మంత్రి నారా లోకేష్.. ఆదిత్య మిట్టల్‌ను కలిసి పరిశ్రమను ఏపీలో పెట్టాలన్న దానిపై చర్చించినట్లు మంత్రి టి.జి భరత్ చెప్పారు. అయితే 2019లో ప్రభుత్వం మారడంతో ఏపీలో పరిశ్రమ పెట్టాలని ప్రభుత్వం కోరినా అది జరగలేదన్నారు. తీరా మళ్లీ ఇప్పుడు తమ ప్రభుత్వం రావడంతో ఒకే ఒక్క జూమ్ కాల్‌లో లోకేష్.. ఆదిత్య మిట్టల్‌తో మాట్లాడి ఏపీలో పరిశ్రమను పెట్టేలా ఒప్పించారని మంత్రి టి.జి భరత్ తెలిపారు. చంద్రబాబు నాయుడు నాయకత్వం, ఎన్డీయే ప్రభుత్వం ఉండన్న నమ్మకంతోనే పరిశ్రమ రాష్ట్రానికి వచ్చిందన్నారు. దేశంలోనే అతిపెద్ద ఉక్కు పరిశ్రమగా ఇది నిలిచిపోతుందన్నారు. ఇటీవల జరిగిన దావోస్ సదస్సులో కూడా ఏపీని బాగా ప్రమోట్ చేశామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు వివరించినట్లు మంత్రి తెలిపారు.

# విద్యతోనే మహిళల అభివృద్ధి

మంత్రులు నిమ్మల, సవిత, అనిత, సంధ్యారాణి

రాష్ట్ర సచివాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సంబరాలు పాల్గొన్న మంత్రులు

మహిళల అభివృద్ధే అన్న ఎన్టీఆర్, చంద్రబాబు లక్ష్యం : బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

ప్రతి తల్లీ పోలీసే : హోంమంత్రి అనిత

మహిళలే మహారాణులు : స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి

**అమరావతి మార్చి 06సూర్య న్యూస్ :** విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని ఆడ బిడ్డల చదువును ప్రోత్సహించాలని రాష్ట్ర మంత్రులు ఎస్.సవిత, వంగలపూడి అనిత, గుమ్మడి





సంధ్యారాణి, నిమ్మల రామానాయుడు పిలుపునిచ్చారు. ఏపీ సెక్రటేరియట్ మహిళా ఉద్యోగుల సంక్షేమ సంఘ ఆధ్వర్యంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు హాజరై ప్రసంగించారు. ముందుగా రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి సీఎం చంద్రబాబునాయుడు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. ఆడపడుచులకు ఆస్తి లో సమాన హక్కు కల్పించిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనన్నారు. అన్ని రంగాల్లో మహిళలు అభివృద్ధి చెందేలా ఎన్నో సంక్షేమ పథకాలను సీఎం చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారన్నారు. డ్వాక్రా సంఘాల సభ్యులకు ఎటువంటి హామీ లేకుండా రూ.10 లక్షల వరకు రుణ సదుపాయం కల్పిస్తున్నారన్నారు.

**ఆడ పిల్లల విద్యను ప్రోత్సహిద్దాం : మంత్రి సవిత**

విద్యతోనే మహిళల అభివృద్ధి సాధ్యమవుతుందని, ఆడ బిడ్డల విద్యను ప్రోత్సహిద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు. సావిత్రిబాయి పూలే ఆశయ సాధనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు మహిళల ఆర్థికాభ్యున్నతికి అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. మహిళలకు ఆస్తిలో సమాన హక్కుతో పాటు రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ప్రాధాన్యమిచ్చారన్నారు. మహిళా పక్షపాతి సీఎం చంద్రబాబునాయుడు అని, వారిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. మగ బిడ్డలను క్రమ శిక్షణతో పెంచాలని, నైతిక విలువలు పెంపొందించేల్లా రామాయణ, మహా భారతం బోధించాలని సూచించారు. ఆడ బిడ్డలు ధైర్యంగా ఇంటి నుంచి బయటకెళ్లేలా కృషి చేద్దామని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

**ప్రతి తల్లీ పోలీసే.. హోంమంత్రి అనిత**


కుటుంబాన్ని నడిపే క్రమంలో ప్రతి తల్లీ పోలీసులా వ్యవహరించాలని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సూచించారు. ప్రస్తుతమున్న పరిస్థితుల నేపథ్యంలో మగ పిల్లలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఇంటిలో స్త్రీలను గౌరవించినట్లే బయట స్త్రీలతోనూ సభ్యతతో మెలిగేలా చూడాలన్నారు. తల్లిదండ్రుల కష్టం పిల్లలకు తెలిసినట్లు పెంచితేనే, వారికి జీవితం పట్ల బాధ్యత ఏర్పడుతుందన్నారు. మగ పిల్లలను నైతిక విలువలతో పెంచుతూనే, ఆడ బిడ్డలకు స్వేచ్ఛగా, నిర్భయంగా తీసుకునేలా తీర్చిదిద్దాలన్నారు.

**మహిళలే మహారాణులు : మంత్రి గుమ్మడి సంధ్యారాణి**

ఆడపడుచులకు గౌరవ మర్యాదలు పెంచుతూ, మహిళల విద్యకు ప్రాధాన్యమిచ్చిన ఘనత అన్న ఎన్టీఆర్ దేనని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కొనియాడారు. ఈనాడు మహిళలు ఐఏఎస్ లుగాను, ఐపీఎస్ లుగాను, ఇతర ఉన్నతాధికారులుగాను బాధ్యతలు నిర్వర్తిస్తున్నారంటే ఆనాడు అన్న ఎన్టీఆర్ మహిళా విద్యకు ప్రాధాన్యమివ్వడం వల్లేనన్నారు. ఏజెన్సీల్లో హాస్టళ్లు, గురుకుల పాఠశాలలను స్థాపించారన్నారు. ఆడబిడ్డలను ఆంక్షలతో కాకుండా మగ పిల్లలతో సమానంగా పెంచాలని మంత్రి పిలుపునిచ్చారు. ఉద్యోగం చేసే చోట వేధింపులు, అవమానాలు ఎదురైతే తక్షణమే తమకు ఫిర్యాదు చేస్తే, న్యాయం చేస్తామని మంత్రి సంధ్యారాణి అభయమిచ్చారు. మహిళా ఉద్యోగులతో కలిసి మంత్రులు సవిత, అనిత, గుమ్మడి సంధ్యారాణి సెల్ఫీ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ మహిళ ఉద్యోగినుల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. వైదురీదేవి, ఉపాధ్యక్షులు ఎం. లక్ష్మణకుమారి, సెక్రటరీ సుస్మిత, ఇతర సభ్యులు రాజేశ్వరి, నాగ లలితా దేవి, సునీత, శారదతో పాటు వివిధ శాఖలకు ఉద్యోగినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ముక్కంటి సేవలో యోగా గురువు ప్రహ్లాదరెడ్డి

**శ్రీకాళహస్తి మార్చి 06సూర్య న్యూస్ :** జ్ఞానప్రసూనాంబ సమేతశ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం గూడూరు మండలం గుత్తివారిపల్లె వద్ద స్వామి శివానంద ఆశ్రమ యోగ గురువు,




అంతర్జాతీయ ఆశ్రమాల డైరెక్టరు ఆచార్య ప్రహ్లాద రెడ్డి దర్శించుకున్నారు. ఆలయ అధికారులు ఈయనకు స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు, జ్ఞాపిక అందజేశారు. ఆలయం బయట యోగా గురువు ప్రహ్లాదరెడ్డి మాట్లాడుతూ గూడూరుకు సమీపంలో వేదాంత తపస్వాని యోగ ఆశ్రమం ఉందని... అక్కడ గురుకులం పద్ధతిలో యోగా నేర్పించబడుతుందన్నారు.అదేవిధంగా యోగా శిక్షణా కోర్సులు తర్ఫీదు ఇచ్చి యోగ అధ్యాపకులుగా తయారు చేస్తామన్నారు. పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశం వినియోగించుకోవాలని ప్రహ్లాదరెడ్డి కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలరు పుట్టు లీలావతి, పుట్టు హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సిద్ధి వినాయక ఆలయ పున:నిర్మాణానికి...
# తొలి విడతగా లక్ష రూపాయలు విరాళం

పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఉచితంగా బియ్యం పంపిణీ

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు బిజెపి పార్టీ నాయకులు కంబాల

**తూర్పుగోదావరి/ గోకవరం మార్చి 06సూర్య న్యూస్:** తంటికొండ గ్రామం కమ్మరిపేటలోని శ్రీ సిద్ధి వినాయక ఆలయ పున:నిర్మాణానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన చేశారు. తొలిత ఆయనకు ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా






కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీ సిద్ధి వినాయక ఆలయ పున:నిర్మాణానికి 2,50,000 రూపాయలు వరకు ఖర్చవుతుందని, మొదటి విడతగా లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. తంటికొండ గ్రామంలో దళితుల ఆడపడుచు గొంతెలమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నామన్నారు. అలాగే సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రంపచోడవరం, జగ్గంపేట, రాజానగరం మూడు నియోజకవర్గాల్లో ప్రజలకు సేవ చేస్తున్నానన్నారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని పేదలు, వృద్ధులు, వికలాంగులకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. అనంతరం సాయిబాబ గుడిని సందర్శించారు. గుడికి గ్యాస్ బండ కావాలి భక్తులు కోరగా అందజేస్తానన్నారు. అలాగే ఈబీసీ కాలనీలో రామాలయాన్ని సందర్శించారు. ఆలయ ఎదర భాగం స్లాబ్ నిర్మాణానికి సహాయం చేయాలని గ్రామస్తులు కోరగా, నిర్మాణానికి సహాయం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు మామిడి అయ్యప్ప, బీజేపీ మండల అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, వరసాల ప్రసాద్, డాక్టర్ వల్లూరి జగన్నాథరావు శర్మ, బత్తుల నానాజీ, దేశాల నరేష్, పశల గణేష్, అడపా సతీష్ ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ కంపెనీ మోసాలకు...
# భూములు ఇచ్చి హక్కులు కోల్పోకండి

- ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

**ఆలూరు (రూరల్) మార్చి 06 సూర్య న్యూస్:** సోలార్ కంపెనీలు కొత్తగా తలపెట్టిన మోసాలకు రైతులు తమ భూములు ఇచ్చి హక్కులను కోల్పోరాదని ఏపీ రైతు సంఘం





రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి అన్నారు. సందర్భంగా గురువారం ఆలూరు పట్టణంలోని స్థానిక జ్యోతి బసు భవనంలో రైతులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోలార్ కంపెనీలో ఏదాదికి ఎకరాకు 30వేల రూపాయలు బిజెపి తీసుకుంటామని లేదా ఎకరాకు రూ.5.25 లక్షల రూపాయలకు కొనుగోలు చేస్తామని ఏజెంట్ల ద్వారా రైతులను ప్రలోభ పెట్టి రైతులను నట్టేట ముంచుతున్నారని, సోలార్ కంపెనీలు చేసే మోసాలకు రైతులు పావులా కాకుండా, రైతుల హక్కులు కోల్పోకుండా ముందస్తుగా జాగ్రత్తలు చూడాలని అన్నారు. అలాగే కౌలు రైతుల అగ్రిమెంట్లను రద్దు చేసి సోలార్ కంపెనీల మాయమాటలు వినకుండా వారికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. అంతేకాకుండా మధ్యవర్తుల మాయమాటలు విని పంటలు పండే భూములను కోల్పోరాదని హితవు పలికారు. ఐదు ఎకరాల భూమిలో విద్యుత్ ఉత్పత్తి ద్వారా సోలార్ కంపెనీ సంవత్సరానికి సుమారుగా 75 నుంచి 80 లక్షల వరకు ఆదాయం పొందుతుందని అలాంటి వారి మోసాలకు రైతులు బలి కారాదని అన్నారు. అలాగే ప్రభుత్వం రైతుల డిమాండ్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు నారాయణరెడ్డి రైతు సంఘం నాయకులు హనుమంతు నారాయణస్వామి ఈరన్న వెంకటేష్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలు వేయరాదు

ఎంపీడీవో శ్రీనివాస్

**గోపాలపురం మార్చి 06 సూర్య న్యూస్:** డ్రైనేజీలలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వేయరాదని ఇంచార్జ్ ఎంపీడీవో వి ఎస్ ఎస్ శ్రీనివాస్ గ్రామస్తులకు సూచించారు.



గురువారం స్థానిక ఉప్పరగూడెంలో స్వచ్ఛభారత్ లో భాగంగా డ్రైనేజీలలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు వేయరాదని, మురుగు నీరు, వెళ్లకపోవడంతో దోమలు విపరీతంగా పెరిగి, ప్రజలు వ్యాధులకు గురవుతారని, అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యవంతంగా జీవించాలని సూచించారు.ప్రజలు చైతన్యవంతులై తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా నిల్వ చేసి, గ్రీన్‌అంబాసిడర్ ఇంటింటికి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరు పారిశుధ్య కార్మికులకు తడి, పొడి చెత్త వేరువేరుగా అందించాలని అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయరాదని, ప్లాస్టిక్ కవర్లు వాడ రాదని సూచించారు.పరిసరాల పరిశుభ్రత పై, తడి చెత్త పొడి చెత్త పై ప్రజలకు అవగాహన ఎంపీడీవో శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో, పంచాయతీ కార్యదర్శి అనురాధ, నీడ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ చాపల బాబురావు, సచివాలయ సిబ్బంది తదితరులుపాల్గొన్నారు.

# అక్రమ కర్ణాటక మద్యం పట్టివేత

ఆరు మంది నిందితులు అరెస్టు

**హిందూపురం మార్చి 06సూర్య న్యూస్** ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య ,అసిస్టెంట్ కమిషనర్ జి.మునిస్వామి ఎక్సైజ్ అధికారి గోవింద్ నాయక్ మరియు ఏ ఈ ఎస్ బి.నరసింహ



అధికారుల ఆదేశాల మేరకు ప్రొహిబిషన్ మరియు హిందూపురం ఎక్సైజ్ స్టేషన్, మండలం పరిధిలో రెండు రోజుల లో కర్ణాటక రాష్ట్ర అక్రమ మద్యం గురించి దాడులు జరుపగా హిందూపురం మండలం,కొల్లకుంట గ్రామము నకు చెందిన వెంకటేష్ ను కొడిగేనహళ్లి కురుబ గిరీష్ కుమార్ ను, గొల్లాపురం యం. జయలక్ష్మి ని, మేలాపురం క్రాస్ నందు లక్ష్మి మరియు భూపతి, సదాశివ నగర్ కి చెందిన ఆరుగురు ముద్దాయిల నుండి 5 ఐదు బాక్సుల హయవార్డ్స్ విస్కీ, ఒరిజినల్ ఛాయిస్ విస్కీ మొత్తం 418 టెట్రాప్యాకెట్స్ (37.62 లీటర్లు) కర్ణాటక రాష్ట్ర మద్యం రవాణా చేస్తుండగా, సదరు మద్యము స్వాధీన పరచుకొని, ఆరుగురు వ్యక్తులపైన కేసులు నమోదు నమోదు చేశామని హిందూపురం ఎక్సైజ్ సి ఐ లక్ష్మీ దుర్గయ్య తెలిపారు. ఈ దాడులనందు నందు మొబైల్ స్క్వాడ్ సీఐ గురునాథ్ రెడ్డి, ఎస్ఐలు పృథ్వీ రాజ్, ఫరూక్, హెడ్ కానిస్టేబుల్స్ నరసింహ, సతీష్, వెంకటేష్, అలాగే కానిస్టేబుల్స్ ఆంజనేయులు,సురేష్,సుధాకర్‌రెడ్డి, శివ కుమార్, రవీంద్ర, కుమార్, రంగదామా, ఉమ్మాన్ మరియు విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 12న చలో ఢిల్లీకి తరలిరండి

రాష్ట్ర కురుబ సంఘం ఉపాధ్యక్షులు కె.వి చలపతి పిలుపు

**హిందూపురం మార్చి06 సూర్య న్యూస్ :** రాష్ట్రంలోఉన్న బీసీ లందరూ మేల్కొనిఐక్యమత్యంగా మనఅభివృద్ధికోసం చైతన్యవంతులుగా ఎ దిగి ఈనెల 12 13 తేదీలలో న్యూఢిల్లీలో జరుగు ఓబీసీ మేధావుల సదస్సుకు తరలిరావాలని



రాష్ట్రకురుబ సంఘం ఉపాధ్యక్షుడు కురుబ వెంకట చలపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు పైబడినప్పటికీ బీసీలు పిలువబడే పలు కులాల వారు విద్య వైద్య ఉద్యోగ రాజకీయ తదితర రంగాలలో వెనకబడ్డారన్నారు. ఇప్పటికైనా మన బీసీ పిల్లల భావితరాలకోసం మనమందరం మేల్కొని మన హక్కుల కోసం పోరాటాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.దక్షిణభారతదేశ ఓ బి సి సంక్షేమ సంఘం.రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సంయుక్తంగా మార్చి 12 13 తేదీలలో న్యూఢిల్లీలో ఓబిసి డిమాండ్స్ పై బీసీల మేధావుల సదస్సు ఏర్పాటు చేయడం జరిగిందనిఈ సదస్సులో బీసీల సంక్షేమం.అభివృద్ధి తదితర అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. పార్లమెంట్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి.బీసీలకు రాజకీయరంగంలో50 శాతం రిజర్వేషన్ కల్పించాలి. పార్లమెంట్లోమహిళా బిల్లు ప్రవేశపెట్టాలి.బీసీ మహిళ సబ్ కోట కల్పించాలి.జనగణనలో బీసీ కుల గణన జరపాలి. కేంద్రంలో ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కేటాయించాలి. బీసీ ఉద్యోగులకు ప్రమోషన్ లో రిజర్వేషన్ కల్పించాలి తదితర డిమాండ్లపై చర్చించి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. సంబంధిత కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎంతో ముఖ్యమైన బీసీ మేధావుల సదస్సుకు ఆయా బీసీ సంఘాల నాయకులు విరివిగా తరలిరావాలని ఆయన కోరారు.

# ఘనంగా అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సవం

**హిందూపురం మార్చి06 సూర్య న్యూస్ :** అంతర్జాతీయ దంతవైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూపురం పట్టణంలోని దుర్గాబాయి దేశముఖ్ ప్రాథమిక పాఠశాలలో యూపీ హెచ్సీ డాక్టర్ దంత వైద్య నిపుణులు భారతి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ దంత వైద్యుల దినోత్సవం జరుపుకున్నారు, పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దంత పరీక్ష నిర్వహించి దంతాల సంరక్షించుకోవడంలో పద్ధతులను విద్యార్థులకు తెలియజేశారు, ఎన్జైట్ డిగ్రీ కళాశాలలో డాక్టర్ నవీన్ మకాం ఆధ్వర్యంలో కళాశాల చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు దంత సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు, అదేవిధంగా మడకశిర మండలం కదిరేపల్లి ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సురేఖ దేవి విద్యార్థులకు ఉచిత దంత పరీక్ష నిర్వహిం, నోటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. అంతర్జాతీయ దంత దినోత్సవాన్ని సందర్భంగా ఐడిఏ శ్రీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు డాక్టర్ విజయబాబు మాట్లాడుతూ భారత దంత వైదుల సంఘం (ఐ డి ఏ) శ్రీ సత్య సాయి గర్వంగా ప్రపంచ స్థాయిలో చేరిందన్నారు, ప్రతిచోట దంత వైద్యుల నిబద్ధత నైపుణ్యం దాతృత్వాన్ని గౌరవిస్తుందని అదేవిధంగా సాంకేతికను అభివృద్ధి చేయడం నోటి ఆరోగ్య సంరక్షణలో అసమానతలను పరిష్కరించడం వరకు దంత వైద్యులు ఎదుర్కొంటున్న సవాలను



మేము గుర్తించామన్నారు ఈరోజు వారి అవిశ్రాంత కృషికి మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ దినోత్సవం దంతవైద్యులు ప్రజారోగ్యాన్ని కాపాడుకోవడంలో కీలక పాత్ర పోషిస్తారని, తరచుగా వారి వృత్తిపరమైన విధులకు మించి అవసరమైన వారికి విద్య, మద్దతు , సంరక్షణ అందించడంలో పాల్గొంటారని తెలియజేశారు. సాంకేతికతను అభివృద్ధి చేయడం నుండి నోటి ఆరోగ్య సంరక్షణలో అసమానతలను పరిష్కరించడం వరకు దంతవైద్యులు ఎదుర్కొంటున్న సవాలను మేము గుర్తించామని ఈరోజు వారి అవిశ్రాంత కృషికి మా కృతజ్ఞతలు తెలుపుతున్నామని డాక్టర్ విజయబాబు అన్నారు. ఉచిత దంత వైద్య పరీక్షలు నిర్వహించి, దంతాలు సంరక్షణ రక్షించుకోవడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించిన దంత వైద్య నిపుణులకు దుర్గాబాయి దేశముఖ్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు, ఎన్జైట్ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు ,కదిరేపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య
శుక్రవారం 07 మార్చి, 2025

# తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 13 దుకాణాలు

### 10 శాతం మద్యం దుకాణాలను గీతకులాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ

**రాజమహేంద్రవరం (సిటీ) మార్చి 06 సూర్య న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024-26 సంవత్సరమునకుగాను గతంలో ప్రకటించిన విధముగా 10 శాతం మద్యం దుకాణాలను గీతకులాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగినది. ఈ ఉత్తర్వులు ప్రకారం తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా 13 దుకాణాలలో 11 శెట్టిబలిజ కులానికి, 01 గౌడ కులానికి, 01 గౌడ్ కులానికి కేటాయించడం జరిగినది. తదనుగుణంగా జనవరి 24 వ తేదీన జిల్లా కలెక్టర్ , మరియు బీ.సీ. జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ , వివిధ బీసీ కుల సంఘాల ప్రతినిధులు సమక్షంలో లాటరీ ప్రక్రియ ద్వారా మద్యం షాపుల రిజర్వేషన్ ప్రక్రియ పూర్తి చేయ్యడం జరిగింది.ఫిబ్రవరి 08వ తారీకు సాయంత్రం 05 గంటల వరకు పై బీసీ కులాల నుండి మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించడం అయినది.మార్చి 06 వ తేదీ ఉదయం 10 గంటలకు తూర్పుగోదావరి జిల్లాలోని సబ్ కలెక్టరేట్లో గల సమావేశ మందిరం నందు రెవెన్యు డివిజన్ అధికారి ఆర్ కృష్ణ నాయక్ లాటరీ పద్ధతిలో మద్యం షాపు ఎంపిక పద్ధతిని చేపట్టడం జరిగిందని సి హెచ్ లావణ్య జిల్లా ప్రొహిబిషన్.%ు% ఎక్సైజ్, అధికారి తెలియజేశారు.



### ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన

# నారీ ఫెస్ట్ సంబరాలు

### హాజరైన వీసీ ప్రసన్నశ్రీ, కలెక్టర్ ప్రశాంతి.... ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 06 సూర్య న్యూస్:** ఆదికవి నన్నయ యూనివర్సిటీలో మూడు రోజుల పాటు నిర్వహించిన నారీ ఫెస్ట్ సంబరాలు అంబరాన్ని అంటాయి. గురువారం నారీ ఫెస్ట్ ముగింపు సమావేశాన్ని యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంతో పాటు అనుబంధ కళాశాలల విద్యార్థులు, స్థానిక మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ, కలెక్టర్ పి.ప్రశాంతి, డాక్టర్ పద్మ, కేంద్ర కారాగారం డీఎస్పీ వసంత కుమారి, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ డా.పి.ఉమామహేశ్వరిదేవి హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ నారీ ఫెస్ట్ 2025, అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజుల పాటు ఎంతో విజయవంతంగా జరిగాయన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మక హస్తకళలు, పుష్పాలంకరణ, హెల్దీ బేబీ, మామ్మ మనవరాలు వంటి కార్యక్రమాలకు మహిళల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. 'యాక్సిలరేట్ యాక్షన్'. ఇది లింగ సమానత్వం వైపు వేగంగా, మరింత ప్రభావవంతంగా ముందుకు సాగవలసిన ఆవశ్యకత ఉదన్నారు. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం మార్చి 8వ తేదీన ఫిబ్రవరి 1917లో రష్యాలో జరిగిన చారిత్రాత్మక మహిళల సమ్మె జ్ఞాపకార్థం ఐక్యరాజ్యసమితి 1975లో మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించిందన్నారు. విభజనలతో సంబంధం లేకుండా వివిధ రంగాలలో మహిళల సహకారాన్ని గుర్తించడానికి, ప్రపంచవ్యాప్తంగా మహిళల హక్కుల కోసం వాదిస్తూ సాధికారతను ప్రోత్సహించడానికి మహిళా దినోత్సవాన్ని ఏటా జరుపుకుంటున్నామన్నారు. లింగ వివక్షత లేని సమాజం వైపు అడుగులు వేయాలని, సమానత్వాన్ని ఏర్పరచడంలో సహాయపడాలని, మహిళల్లో అంతర్జాతీయ ఐక్యతను పెంపొందించడానికి కృషి చేయాలన్నారు. విశ్వవిద్యాలయ పరిధిలోని మహిళల కళలను గుర్తించి ప్రోత్సహించిన కార్యక్రమాలను విజయవంతం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయానికి మహిళా వీసీ ఆచార్య ఎస్.ప్రసన్నశ్రీ ఉండటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఆకాశంలో సగం ఉన్న మహిళలు ఎంత మంది తోటి మహిళలకు సహకరిస్తున్నారు, ప్రోత్సహిస్తున్నారనే విషయాన్ని ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. సమాన హక్కుల కోసం పోరాడుతున్న క్రమంలో తోటి మహిళల పట్ల ఏ విధంగా వ్యవహరిస్తున్న అనే అంశాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. మంచి విషయాలను చెప్పడం కంటే ఆచరణాత్మకంగా చూపించడం మేలు అని చెప్పారు. కందుకూరి వీరేశలింగం పంతులు మహిళల హక్కుల కోసం చేసిన కృషిని వివరించారు. వంద మాటలు చెప్పడం కంటే ఒక మంచి పని చేయడం మేలని వీరేశలింగం చెప్పిన మాటలు గుర్తు చేశారు. ఎంపవర్మెంట్ గురించి అవగాహన పెంచుకోవాలని, హక్కుల కోసం పోరాటాలు చేయాలని తెలియజేశారు. సమానత్వపు హక్కును నేటి నుండి అలవాటు చేసుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం అలవర్చుకోవాలని సూచించారు.నారీ ఫెస్ట్ లో భాగంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ఆచార్య విజయనిర్మల యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్లో దాడ్ జర్మనీ అంజలీ అంటోనెట్ ఫ్రెఫెన్ హాజరై జర్మనీలో ఉన్నత విద్య పరిశోధనలు ఉద్యోగ ఉపాధి అవకాశాలు సహకార ప్రాజెక్టులు రీసెర్చ్ యూనివర్సిటీస్ పై అవగాహన కల్పించారు. అలాగే ప్రగతి రామా ఇన్స్టిట్యూట్ ఆఫ్ యోగ ఆధ్వర్యంలో డా.కె.సుబ్బారావు సహకారంతో ప్రాక్టికల్ యోగపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.








# జాతీయ పశు వ్యాధి నియంత్రణ

### వ్యాధి నివారణ టీకాలు వేయు కార్యక్రమం

**రాయదుర్గం మార్చి 06 సూర్య న్యూస్** జాతీయ పశు వ్యాధి నియంత్రణ లో భాగంగా మార్చి 01 వ తేది నుంచి 31 వ తారీకు వరకు రాయదుర్గం మండలం నందు ఉన్న గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు మరియు బ్రుసెల్ల వ్యాధి నివారణ టీకాలను వేయు కార్యక్రమం జరుగుతా ఉంది. అందులో భాగంగా ఈరోజు అనగా 06.03.2025 వ తేదీన జుంజురాపల్లి గ్రామం నందు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సుమారు 91 పశువులకు మరియు బ్రుసెల్లా వ్యాధి నివారణ టీకాలు సుమారు 22 పెయ్య దూడలకు వేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్ రామచంద్ర అడిషనల్ డైరెక్టర్ ఏ డి డి ఎల్ అనంతపురం వారు విచ్చేసి గాలికుంటు వ్యాధి సోకిన పశువుకి కాలి పుండ్లు, నోటి పుండ్లు రావడం, తీవ్రమైన జ్వరము మరియు పాల దిగుబడి గణనీయంగా పడిపోవడం వంటి లక్షణాలు గురించి వివరిస్తూ అలాగే 4 నుంచి 8 నెలల వయసున్న దూడల లో బ్రుసెల్లా వ్యాధి నివారణ టీకా వేయడం వల్ల భవిష్యత్తులో అబార్షన్లు లేదా ఈనుకుపోవడం లేదా కండెనుకోవడం వంటి వాటిని నివారించవచ్చు అని పాడిరైతులకి తెలియజేసి గాలికుంటు వ్యాధి నివారణ టీకాల సామర్థ్యం తెలుసుకునేందుకు ఫ్రీ సిరా శాంపిల్స్ రక్తనమూనాలను సేకరించడం జరిగింది మరియు రక్త నమూనాలు తీసుకున్నటువంటి పశువులకి గాలికుంటు టీకాలు వేసి మళ్ళీ 21 రోజుల తర్వాత రక్త నమూనాలను సేకరించి టీకా యొక్క పని సామర్థ్యాన్ని తెలుసుకోవచ్చని జుంజురాపల్లి గ్రామ సర్పంచ్ వన్నూరు స్వామి గారికి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ డి సూర్యనారాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ వన్నూరు స్వామి గారు, గ్రామ ప్రతినిధులు తోపాటు ఏ హెచ్ ఏ తాహిర్, కళ్యాణి, ప్రశాంత్ ల్యాబ్ టెక్నీషియన్ కృష్ణారెడ్డి మరియు అనురాధ లు పాల్గొన్నారు.



# చరిత్రలో నిలిచే పోయేలా జనసేన ఆవిర్భావ సభ

### జైలుకు బెయిల్‌కు మధ్య ఊగిసలాడే జగన్...జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి

### చీరాల జనసేన పార్టీ కార్యాలయ శంఖుస్థాపన మహోత్సంలో పాల్గొన్న బాలాజి

**చిలకలూరిపేట మార్చి 06సూర్య న్యూస్ :** పోరాటపటిమతో గెలుపోటములతో సంబంధం లేకుండా ప్రజాస్వామ్యాన్ని, ప్రజలని గౌరవిస్తూ తన సర్వస్వాన్ని ప్రజల కోసం ధారబోసిన మహోన్నత వ్యక్తి జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ అని జనసేన పార్టీ సెంట్రెల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు.గురువారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆమంచి శ్రీనివాసరావు(స్వాములు) ఆధ్వర్యంలో చీరాల జనసేన పార్టీ నూతన కార్యాలయ భవన శంఖుస్థాపన వేటపాలెంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభీష్టమే జనసేన లక్ష్యమని ఇందులో భాగంగానే భారతదేశంలోనే ఏ నేత, ఏ పార్టీ కూడా సాధించని 100శాతం స్ట్రైక్ రేట్ తో జనసేన ముందంజలో ఉందని వెల్లడించారు.

**జైలుకు బెయిల్‌కు మధ్య ఊగిసలాడే జగన్...** సమాజంలో పెరిగిపోతున్న అసమానతలు, దిగజారిపోతున్న ప్రజాస్వామ్య విలువలు చూసి విసుగెత్తి మండే గుండెల పోరాట స్ఫూర్తితో ప్రశ్నించే తత్వాన్ని యువతలో, సమాజంలో మార్పే సంకల్పంగా జనసేన పార్టీ ప్రస్థానం మొదలైందని బాలాజి గుర్తు చేశారు. ప్రజా క్షేత్రంలో ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతుందని, సేవా కార్యక్రమాల్లో జనసేన ముందంజలో ఉంటుందని తెలిపారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయే స్థానం దక్కించుకుని రాష్ట్ర రాజకీయాల్లో కీలకపాత్ర పోషిస్తున్నదని వెల్లడించారు. గత ఎన్నికల్లో ప్రజల తిరస్కారంతో కనీసం ప్రతిపక్ష హోదా కూడా సాధించని పులివెందల ఎమ్మెల్యే వైఎస్ జగన్ తన అహంకారపూరితమైన మాటలతో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను విమర్శించే అర్హత ఉందా అని ప్రశ్నించారు. జైలుకి బెయిల్ కి మధ్య ఊగిసలాడే వ్యక్తి, జగన్ అని విమర్శించారు. పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని బాలాజి కోరారు. ఈ కార్యక్రమంలో చిలకలూరి పేట, బాపట్ల, రెపల్లే, పొన్నూరు జనసేన పార్టీ ఇన్‌చార్జులు తోట రాజారమేష్, శ్రీమన్నా రాయణ, ఇక్కుర్తి శ్రీనివాసురావు, బాబు, పార్టీ ఆవిర్భావ సభ బాపట్ల పార్లమెంట్ కమిటీ ఇన్‌చార్జి వడ్డాన మార్కొండేయులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థునులు దిశా చట్టంపై...

# అవగాహన కలిగి ఉండాలి:ఎస్సై సతీష్ కుమార్


**గోపాలపురం మార్చి 06 సూర్యన్యూస్ :** విద్యార్థునులు దిశ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ఎస్సై కర్రి సతీష్ కుమార్ విద్యార్థులకు సూచించారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్లో విద్యార్థులకు మహిళా చట్టాలపై, తమను తాము కాపాడుకునే విధానంపై అంబేద్కర్ గురుకుల ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకుని తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ ఆదేశాల, మేరకు గోపాలపురం పోలీస్ స్టేషన్ పరిధిలో మహిళ రక్షక్, సభ్య సమాజంలో మహిళలు ఆర్థికంగా సామాజికంగా పలు అంశాలపై, అవగాహన కల్పిస్తూ బాలికల ఫోక్స్ చట్టం, హక్కులపై, మహిళలు బాలికలు వృద్ధులు తమను తాము ఎలా రక్షించుకోవాలి. సమాజం పట్ల అవగాహన నూతన చట్టాలు వాటి యొక్క ఆవశ్యకత గుర్చి మహిళ. సమాజంలో మహిళల ప్రాధాన్యత గుర్చి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ రాపాక బాల కుమారి విద్యార్థులకు సూచించారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది.



### సాధన హై స్కూల్ విద్యార్థినిను...

# అభినందించిన ఆర్డిఓ మహేష్

**ధర్మవరం మార్చి06 సూర్య న్యూస్** పట్టణం లో బ్రాహ్మణ వీధిలో గల సాధన హైస్కూల్లో ఏడవ తరగతి చదువుతున్న వర్లి జాహ్నవి ను ఆర్డిఓ మహేష్ తన కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించి , గిఫ్ట్ తో పాటు ఘనంగా సత్కరించారు. అనంతరం డిపిఐ కరిజన్ కుప్రా కూడా జాహ్నవిని అభినందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మహేష్ మాట్లాడుతూ అతి చిన్న వయసులోనే అబాకస్ వేదిక్ మ్యాథ్స్ రాష్ట్ర స్థాయి , జాతీయస్థాయిలో ప్రతిభ ఘనపరిచి ఇంటర్నేషనల్ స్థాయికి ఎంపిక కావడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అబాకస్ మాథ్స్ అనేది మెదడుకు మంచి నైపుణ్యమును పెంచుతుందని తెలిపారు. జాహ్నవి ప్రాథమిక దశ నుండి ఏడవ తరగతి వరకు తరగతిలోనే ప్రథమ రావడం మరింత సంతోషించదగ్గ విషయమని తెలిపారు. వీరి తల్లిదండ్రులు చదువుపై ప్రోత్సహించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లాలని వారు ఆకాంక్షించారు. శ్రీ సత్య సాయి జిల్లా తో పాటు ధర్మవరం పేరును కూడా ఇంటర్నేషనల్ స్థాయికి జాహ్నవి తీసుకొని వెళ్లడం అభినందించదగ్గ విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి హెడ్మాస్టర్ భువనేశ్వరి దేవి, అబాకస్ వేదిక్ మాథ్స్ టీచర్ మంజుల దేవి తదితరులు పాల్గొన్నారు.



# శాస్త్రోక్తంగా శాంతి అభిషేకాలు

**శ్రీకాళహస్తి మార్చి 06సూర్య న్యూస్** శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో గురువారం పంచమూర్తులకు, పరివార దేవతలకు శాంతి అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోని అలంకార మండపంలో ఈ శాంతి అభిషేకాలు జరిగాయి. ఈ సందర్భంగా గంగాదేవి సమేత శ్రీకాళహస్తీశ్వరుడు, జ్ఞాన ప్రసూనాంబదేవితో పాటు వినాయకస్వామి, శ్రీవల్లీ, దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి, చండికేశ్వరుడు, భక్తకన్నప్ప, త్రిశూలం, పరివార దేవతల ఉత్సవ మూర్తులకు వేద పండితులు వివిధ రకాల అభిషేకాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఈ వేడుకల్లో ఆలయ అధికారులు, సేవా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




### జనసేన పార్టీ నియోజకవర్గ

# వీరమహిళలకు సత్కారం

### తూర్పుగోదావరి జిల్లా స్త్రీ నిధి డైరెక్టర్ గా నంద్యాల లక్ష్మీ

### మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కందికట్ల అరుణకుమారి

**తూర్పుగోదావరి /రాజానగరం మార్చి 06సూర్య న్యూస్ :** నియోజకవర్గం జనసేన పార్టీ వీరమహిళ రాజానగరం మండల మహిళా సాధికార అధ్యక్షురాలు నంద్యాల లక్ష్మీని తూర్పుగోదావరి జిల్లా స్త్రీ నిధి డైరెక్టర్ గా ఎన్నుకోవడం జరిగింది.అలాగే సీతానగరం మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు దళిత వీరమహిళ కందికట్ల అరుణకుమారిని తూర్పుగోదావరి జిల్లా సమాఖ్య అధ్యక్షురాలిగా ఎన్నుకున్న శుభ సందర్భంగా రాజానగరం నియోజకవర్గంలో రాయల్ కన్వెన్షన్ హాల్ నందు జరుగుతున్న జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశంలో ఇరువురిని ఘనంగా సత్కరించి శుభాభివందనాలు తెలియజేసిన రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ ఆయన భార్య బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.





### శ్రీకాళహస్తి దేవస్థానం...

# అభినందన సభలో మార్కెట్ ప్రసాద్

**నంద్యాల మార్చి 06సూర్య న్యూస్** పంచభూత లింగాలలో వాయువుకు (గాలి )ప్రసిద్ధి చెంది, రాహు కేతు పూజలకు ప్రసిద్ధిగాంచి, దక్షిణ కైలాసంగా భారతదేశంలో తొలి శైవ క్షేత్రంగా విరాజి ల్లుతున్న శ్రీ కాళహస్తి క్షేత్రం తిరుపతి జిల్లా నందు 2025 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ముగింపు సందర్భంగా దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన "అభినందన సభ "కార్యక్రమం లో మార్కెట్ ప్రసాద్ కు దేవస్థానం కార్యనిర్వహణ ధికారి టి. బాపిరెడ్డి స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలతో మరియు మెమెంటో ఇచ్చి ఘనంగా సన్మానించారు. కార్యనిర్వహణాధికారి టి. బాపిరెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాలు పురస్కరించుకొని కూరగాయల వితరణచేస్తూ, దేవస్థానం అభివృద్ధికి సహకరిస్తున్న మార్కెట్ ప్రసాద్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో కృష్ణారెడ్డి మరియు ఎ ఎమ్ సీ మాజీ చైర్మన్ ఆర్ చెంచయ్య, శ్రీకాళహస్తి డీఎస్పీ నరసింహ మూర్తి, వన్ టౌన్ సీఐ గోపీనాద్. తొట్టంబెడి సీఐ తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలి

### : జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు

**ధర్మవరం మార్చి06సూర్య న్యూస్ :** ధర్మవరం ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించాలని జిల్లా వ్యవసాయ అధికారి సుబ్బారావు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్జీవో హోమ్ ధర్మవరం నందు ధర్మవరం వ్యవసాయ సబ్ డివిజన్ ఎరువులు, పురుగు మందులు, విత్తనాల డీలర్లకు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ వైవి సుబ్బారావు పాల్గొని డీలర్లకు పలు అంశాలపై సూచనలు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ డీలర్లు అందరూ తప్పనిసరిగా ప్రభుత్వం నిర్ణయించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులు విక్రయించాలని ,అలాగే రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా స్టాక్ బోర్డు, ధరల పట్టికలు ప్రదర్శించాలని సూచించడం జరిగింది అని తెలిపారు. అలాగే రైతులకు అవసరమైన మేరకు మాత్రమే పురుగుమందులు విక్రయించాలని సూచించడం జరిగిందన్నా రు. రైతులకు నాణ్యమైన సేవలు అందించడానికి అవసరమైన విద్యార్హతల కోసం వ్యవసాయ యూనివర్సిటీ నిర్వహించే సర్టిఫికేట్ కోర్స్ చేసు కోవలసింది గా సూచించడం జరిగిందన్నారు. అనంతరంజిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ జే. సనావుల్లా అవసరం మేరకు పురుగుమందులు విక్రయించి ,భూమి, ప్రజల ఆరోగ్యం కాపాడటం లో తమ వంతు సహకారం అందించవలసిందిగా డీలర్లను తెలపడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో సహాయ వ్యవసాయ సంచాలకులు రెగ్యులర్,ధర్మవరం జి. కృష్ణయ్య ఏవో లు.. ఉదయ్ కుమార్, ఓబిరెడ్డి, ముస్తఫా, రమాదేవి, కృష్ణకుమారి, కవిత ఆత్మ బి టీ యం ప్రతిభ, వ్యవసాయ సబ్ డివిజన్ ఎరువులు,పురుగు మందుల డీలర్లు పాల్గొనడం జరిగింది.



